UDYAM-TS-02-0308842 www.prathighatana.com

# ప్రతిఘటన

జనం కోసం..

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 22 పేజీలు : 8 సోమవారం 16 ఫిబ్రవరి 2026 వెల : 4/-

## శివమెత్తిన భారత్




- పాకిస్థాన్ చిత్తు చిత్తు
- సూపర్8లో టీమ్ఇండియా
- చెలరేగిన ఇషాన్
- విజృంభించిన బౌలర్లు

7

## ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల

# మిస్సింగ్

- అధికారంలో వచ్చాక పార్టీ కార్యక్రమాలకు దూరం
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంలో విఫలం
- సీఎం రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేసినా సైలెంట్
- అధికారిక ప్రోగ్రాముల్లోనూ అంటీముట్టనట్టుగా ఎంపీలు
- ఆ ఎంపీల తీరుపై పార్టీలో తీవ్ర చర్చ



ప్రతిఘటన, హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌లపై గెలిచారు.. పార్టీ గుర్తించి అవకాశం ఇస్తే పార్లమెంట్ అత్యున్నత సభల ప్రతినిధులుగా హస్తినకు వెళ్ళారు. కానీ తాము ఎన్నికైన తెలంగాణలో మాత్రం కనిపించడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రతిపక్షాలు అధికారపార్టీ పై విమర్శలు చేస్తుంటే కనీసం వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం చర్చల్లో నలుగుతోంది. ఎంపీలు అయిన వారిలో కొందరు గాంధీభవన్ మెట్లు కుడా ఎక్కడం లేదని పార్టీ శ్రేణులు అసహనంతో కనిపిస్తున్నాయి.. ఇంతకీ ఎవరా ఎంపీలు..? వారు గెలిచాక సైలెంట్ అవ్వడం వెనుక లెక్కలేంటి?

**లైట్ తీసుకుంటున్నారా..?**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవుల్లో ఆ 11 మంది లీడర్స్ ఎక్కడ? క్రికెట్ టీమ్‌లా 11 మందితో మంచి టీమ్ ఉంది కాని పొలిటికల్ గేమ్ మాత్రం ఎందుకు అడటం లేదు? సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం పై ప్రతిపక్షాలు ఘాటుగా విమర్శలు చేస్తుంటే ఆ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు? ఆ నేతలకు వాయిస్ లేదా? లేకపోతే మనకెందుకులే అని లైట్ తీసుకుంటున్నారా? అనే చర్చ గాంధీభవన్ వర్గలో జోరుగా సాగుతుంది. వారు ఎవరో కాదు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు..

**మొదటిసారి గెలిచిన వారు**


గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ పై రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు గెలిచారు. ఇందులో యువనాయకులు మొదటిసారి గెలిచిన వారు ఉన్నారు. భువనగిరి - మిగతా3లో



## రష్యా చమురు కొనుగోళ్లు.. కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

- ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పని చేయవని స్పష్టీకరణ
- ఇంధన కొనుగోళ్ల అంశం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందన్న జైశంకర్
- భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని వెల్లడి

# కేటీఆర్ అరెస్ట్ తప్పదా?



- తొలి అరెస్ట్ ఆయనదేనా?
- తెరపైకి మళ్ళీ ఫార్ములా ఈ కారు కేసు
- ఐఏఎస్ అరవింద్ విచారణకు గ్రీన్ సిగ్నల్
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ముందు ట్విస్ట్
- బీఆర్ఎస్ పార్టీకి ఇక గడ్డుకాలం స్టార్ట్ అయిందా..?

ప్రతిఘటన, హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మొన్నటివరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడుగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ రావు, మాజీ సీఎం కేసీఆర్‌లను సిట్ అధికారులు విచారించి స్టేట్మెంట్ రికార్డు చేశారు. త్వరలోనే ఈ కేసులో వారిపై చార్జిషీట్ దాఖలు చేయనున్నట్టు తెలుస్తోంది. చార్జిషీట్ విషయంలో సిట్ అధికారులకు పూర్తి స్వేచ్ఛతో పాటు ఆర్డర్స్ ఇచ్చినట్టు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. చార్జిషీట్ అనంతరం బీఆర్ఎస్ కీలక నేతల అరెస్టు జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

**ఐఏఎస్ అరవింద్ విచారణకు గ్రీన్ సిగ్నల్..**

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ నిధులు రూ.50 కోట్లు బదిలీ చేసిన ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ సైతం ఇన్వాల్వ్ అయ్యింది. ఇప్పటికే ఈ కేసు విచారణలో సిట్ దూకుడు పెంచగా.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్‌ను విచారించి ఆ స్టేట్మెంట్‌ను రికార్డు చేసింది. అంతేకాకుండా ఆనాడు హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను విచారించిన సిట్.. ఆయన వాంగ్మూలం సైతం రికార్డు చేశారు.అయితే, ఈ కేసు విచారణను మరింత స్పీడప్ చేసేందుకు అరవింద్ కుమార్ - మిగతా3లో

## రేవంత్ రెడ్డి ఒక్కడే మొనగాడా?

- పదేండ్లు నేనే ముఖ్యమంత్రినని ఎలా చెబుతారు?
- ఆయనే గట్టోడైతే ఎంపీ సీటు ఎందుకు ఓడిపోయింది
- కాంగ్రెస్ గెలిచిందంటే కార్యకర్తల చెమట చుక్కల ప్రతిఫలమే..
- సీఎంపై రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు



# నేను పాలకుడిని కాదు.. సేవకుడిని మాత్రమే..

- 20 ఏళ్ల నా రాజకీయ ప్రయాణంలో లంబాడాల పాత్ర అమూల్యం.
- దళితుడిని అధ్యక్షా.. అని పిలిచే స్థాయిలో నిలబెట్టా
- నేనే రాజు, నేనే మంత్రి అన్న వ్యాఖ్యల తప్పుగా అర్థం చేసుకున్నారు
- నేనే సీఎం, నేనే మున్సిపల్ మంత్రిని అని చెప్పా
- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపోటములకు నాదే బాధ్యత అని చెప్పా
- కొందరికి ఇది అర్థమైనా స్వీకరించే గొప్ప మనసు వాళ్లకు లేదు
- 90 శాతం ఫలితాలు మాకు అనుకూలంగా వచ్చాయి
- పేదలు తనపై ఉంచిన నమ్మకమే ఈ విజయానికి మూలం
- సంత్ సేవాలాల్ జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



ప్రతిఘటన, హైదరాబాద్

2006లో ఇండిపెండెంట్ జడ్పీ ఛైర్మన్‌గా నిలబడ్డప్పుడు వైఎస్ హవాలోనూ లంబాడా యువకులు తనను జడ్పీటీసీగా గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నాలుగు నెలల్లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకోబోతున్నట్లు తెలిపారు.. ఆదివారం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తాను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, కేవలం సేవకుడిగానే బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని ఆయన పునరుద్ఘాటించారు. - మిగతా3లో



## రాహుల్‌వి నెగటివ్ రాజకీయాలు

- దేశ పురోగతిని వెనక్కు లాగేందుకు కుట్రలు
- ఆయన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయి
- అన్నదాతలు, ఎగుమతిదారులను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం
- యువతకు ఉద్యోగాలు రావడం రాహుల్ గాంధీకి ఇష్టంలేదా?
- రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

## మేం ఒక్క మున్సిపాలిటీ గెలిస్తే కాంగ్రెస్ ఆ సీటును లాక్కున్నది..

- ఈ వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- రాబోయే కాలంలో కాంగ్రెస్ కు కూడా ప్రజలు బుద్ధి చెబుతారు
- రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీలోనూ పోటీ చేస్తాం
- కొత్త పార్టీపై వేగంగా పేపర్ వర్క్ నడుస్తుంది
- సేవాలాల్ జయంతి వేడుకలలో కల్వకుంట్ల కవిత




ప్రతిఘటన. హైదరాబాద్

'మేం ఒక్క మున్సిపాలిటీ గెలిస్తే కాంగ్రెస్ ఆ సీటును లాక్కున్నది.. ఈ వెగటు రాజకీయాలు చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ కు కూడా కచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. హైదరాబాద్ లోని జాగృతి రాష్ట్ర కార్యాలయంలో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. బోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసినట్లుగానే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని కవిత స్పష్టం చేశారు. "ప్రజల దయతో తెలంగాణ జాగృతి ఒక ఆర్గనైజేషన్‌గా నిలబడింది. తాజాగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌తో కలిసి పోటీ చేశాం. మమ్మల్ని, మా అభ్యర్థుల్ని ప్రజలు మంచిగా ఆదరించారు.. దీవించారు.. అందుకే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ జాగృతి పోటీ చేస్తుంది. పోటీలో ఉంటాం.. నిలబడతాం.. కానీ ఏ గుర్తుపై పోటీ చేయాలన్నది ఇంకా డిసైడ్ కాలేదు. నాకు కూడా తెలియదు. ఎలక్షన్ ప్రాసెస్, పేపర్ వర్క్ జరుగుతూ ఉన్నది." అని అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనుల తో కలిసి పాల్గొన్న ఆమె పై వ్యాఖ్యలు చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన జాగృతి కొన్ని వార్డుల్లో విజయం సాధించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. ఈ ఉత్సాహంతోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని భావిస్తున్నది. కొత్త పార్టీ ఏర్పాటు ప్రక్రియ ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో - మిగతా3లో

# ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమే

భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ, ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్




గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?
2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?
3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?
4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్‌లను నిర్వీర్యం చేయాలా?
5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# ట్రేడ్ డీల్స్‌లో సాధికారికంగా చర్చించే స్థాయికి భారత్ ఎదిగింది

వాణిజ్య ఒప్పందాలపై విదేశాలతో సాధికారికంగా చర్చలు జరిపే స్థాయికి భారత్ ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో తయారీరంగం, సేవారంగం, ఎంఎ స్ఎంఈ పరిశ్రమలు బలోపేతం అయినందు వల్లే భారత్‌కు ఈ సాధికారత లభించిందని ఆయన తెలిపారు. భారత్ ఇప్పటికే 38 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ)ను కుదుర్చుకుందని ప్రధాని గుర్తు చేశారు. వస్త్ర, లెదర్, రసాయన, హస్తకళలు, రత్నాలు, ఇతర రంగాల్లోని భారతదేశ ఎంఎస్ఎంఈలకు విదేశీ మార్కెట్లను తెరిచేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయన్నారు. ఆదివారం ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఈ కామెంట్స్ చేశారు. గత కొన్నేళ్ల వ్యవధిలో మునుపటి రికార్డులను అధిగమించే రేంజులో విదేశాలకు భారత్ వస్తు, ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయన్నారు. భారత్‌లో ప్రస్తుతం రాజకీయ సుస్థిరత ఉందని మోదీ తెలిపారు. దేశ రాజకీయ భవితవ్యంపైనా విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పుడు ఈజీగా స్పష్టమైన అంచనాకు రావొచ్చన్నారు. అందుకే వారికి భారత మార్కెట్‌పై విశ్వాసం పెరుగుతోందని ప్రధాని చెప్పారు.



**వికసిత దేశంగా ఎదగాలనే ఆరాటానికి ప్రతీక**

ఈసారి పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అనేది వికసిత దేశంగా ఎదగాలనే భారత్ ఆరాటానికి ప్రతీక అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు అనే బలవంతపు భావన నుంచి ఈ కేంద్ర బడ్జెట్ రాలేదని, సన్నద్ధత, స్ఫూర్తిలతో ఏర్పడిన మేం సిద్ధం అనే భావన నుంచి ఇది వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశ రక్షణ రంగాన్ని ఆధునికీకరించాల్సిన బాధ్యత ప్రభుత్వం భుజస్కంధాలపై ఉందని ఆయన తెలిపారు. అందుకోసమే రక్షణ రంగానికి బడ్జెట్ కేటాయింపులను పెంచామన్నారు. దేశ త్రివిధ దళాల బలోపేతం కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనని మోదీ వెల్లడించారు.

**ప్రైవేటు రంగం లాభాలపై తక్కువ ఫోకస్ పెట్టాలి**

"భారతదేశ తదుపరి దశ ఆర్థిక పరివర్తనలో ప్రైవేటు రంగం అత్యంత కీలకమైన పాత్రను పోషించాల్సి ఉంటుంది. ఆ రంగం నుంచి నిర్ణయాత్మక స్పందన వస్తుందని నేను ఆశిస్తున్నాను. వికసిత భారత్ దిశగా మన దేశం పయనించాలంటే ప్రైవేటు రంగం ఆవిష్కరణలు, దీర్ఘకాలిక సామర్థ్యం పెంపు, అంతర్జాతీయ మార్కెట్‌తో పోటీ వంటి విభాగాల్లో ధైర్యంగా పెట్టుబడులను పెట్టాలి. ప్రైవేటు రంగం లాభాలను కాపాడుకోవడంపై తక్కువగా, పరిశోధన – అభివృద్ధి (ఆర్అండ్‌డీ), సప్లై చైన్, నాణ్యతలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలి. పారిశ్రామిక ఉత్పాదకత పెరిగితే, ప్రైవేటు కంపెనీల యజమానులు ఆ ఫలాలను పారదర్శకంగా కార్మికులతో పంచుకోవాలి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**ఆవిష్కరణలు, సామర్థ్యం, ఉత్పాదక శక్తిని పెంచాలి**

"వికసిత భారత్ సాధనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారు అనేది నా బలమైన నమ్మకం. అందుకే మహిళా సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం ఎలాంటి రాజీకి తావు ఇవ్వడం లేదు. మా సర్కారు ప్రతీ నిర్ణయంలోనూ మహిళా సంక్షేమ భావన ఉండేలా చూస్తున్నాం. భారత సైనికుల సంక్షేమం అంశానికీ మేం పెద్దపీట వేస్తున్నాం. భారత్ బలంగా, సర్వసన్నద్ధంగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మేం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అన్ని కేంద్ర బడ్జెట్‌లు దేనికవి ప్రత్యేకమైనవి. బడ్జెట్ రూపకల్పన కోసం మేం అనుసరించే ప్రమాణాలు అలాంటివి. కరోనా సంక్షోభ కాలం తర్వాత భారతదేశానికి ఎన్నో రంగాల్లో అవకాశాల తలుపులు తెరుచుకున్నాయి. ప్రోత్సాహకాలు, సుంకాల ప్రాధాన్యతలు అనేవి మన దేశ అభివృద్ధి పయనానికి ఊతాన్ని ఇవ్వగలవు. కానీ నిలకడగా అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని ఇచ్చే సత్తా రావాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశిష్ట సామర్థ్యం, భారీ ఉత్పాదక శక్తిని మనం అందిపుచ్చుకోవాలి" అని ప్రధాని మోదీ చెప్పారు.


**ఏఐ ఎకో సిస్టమ్‌కు భారత్‌లో పునాదులు**

"యూపీఐ వేదిక ద్వారా ప్రజల లావాదేవీలను మేం వేగవంతం చేశాం. అందుకే భారత్ ఇప్పుడు ప్రపంచంలో డిజిటల్ లీడర్‌గా మారింది. ఏఐ టెక్నాలజీకి, ఆవిష్కరణలకు దోహదం చేసే ఎకో సిస్టమ్‌కు సైతం భారత్ పునాదులు వేస్తోంది. కంప్యూటింగ్ పవర్‌ను, డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మనం పెంచుకుంటున్నాం. భారత చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మౌలిక సదుపాయాల కల్పన రంగంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. భవిష్యత్ కోసం బంగారు భారత్‌ను నిర్మిస్తున్నాం. ఈక్రమంలో ఈసారి కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయం కోసం రూ.12.2 లక్షల కోట్లను కేటాయించాం. 2013 కేంద్ర బడ్జెట్‌తో పోలిస్తే ఇది ఐదురెట్లు ఎక్కువ" అని ప్రధాని మోదీ వివరించారు.

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసి, కొత్త శకం ప్రారంభమవుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా దేశాన్ని నడిపించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ఎన్నికైన ప్రభుత్వానికి అధికారాన్ని బదిలీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించడంతో, ఆ పార్టీ చైర్మన్ తారిక్ రహ్మాన్ దేశ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుమారు 17 ఏళ్ల పాటు విదేశాల్లో ప్రవాస జీవితం గడిపిన ఆయన, ఇప్పుడు దేశ రాజకీయాల్లోకి పునరాగమనం చేస్తున్నారు.

ఫిబ్రవరి 17న జరగనున్న తారిక్ రహ్మాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా 13 దేశాల అధినేతలకు ఆహ్వానాలు పంపారు. దేశంలో స్థిరత్వం, సమగ్ర పాలన అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తారిక్ రహ్మాన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ అధికార మార్పిడి నేపథ్యంలో, మహ్మద్ యూనస్ భవిష్యత్తుపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆయనకు రాజ్యాంగబద్ధమైన పదవి, ముఖ్యంగా రాష్ట్రపతి పదవి ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. యూనస్‌కు ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిని ఉపయోగించుకుని, కొత్త ప్రభుత్వం దేశ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "దేశీయ వ్యవహారాలపై



దృష్టి సారించే ప్రధాని, అంతర్జాతీయంగా పలుకుబడి ఉన్న రాష్ట్రపతి ఉంటే బంగ్లాదేశ్‌కు ఎంతో మేలు జరుగుతుంది" అని ప్రముఖ కాలమిస్ట్ డేవిడ్ బెర్గ్‌మాన్ వ్యాఖ్యానించారు.

ఈ ఊహాగానాలపై బీఎన్‌పీ వర్గాలు ఆచితూచి స్పందించాయి. ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ తారిక్ రహ్మాన్ సన్నిహిత సలహాదారు హుమయూన్ కబీర్, "తారిక్ రహ్మాన్ సమగ్ర పాలనకు కట్టుబడి ఉన్నారు. దేశంలోని అత్యుత్తమ మేధావుల సేవలను వినియోగించుకోవాలని ఆయన భావిస్తున్నారు. యూనస్‌తో చర్చలు జరిగాయి కానీ, ఏ పదవీ ఖరారు కాలేదు. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమ నిర్ణయం తీసుకుంటారు" అని పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారాన్ని మహ్మద్ యూనస్ కార్యాలయం ఖండించింది. ఆయన ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం మాట్లాడుతూ, "యూనస్‌కు రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఎంతమాత్రం లేదు. ఆయన ఏ రాజ్యాంగ పదవినీ ఆశించడం లేదు. తన పాత బాధ్యతల్లోకి తిరిగి వెళతారు. పేదరికం, నిరుద్యోగం, కర్బన ఉద్గారాలు లేని సమాజం అనే తన 'త్రీ జీరోస్' లక్ష్య సాధన కోసం పనిచేస్తారు. కొత్త సామాజిక వ్యాపారాలు ప్రారంభిస్తూ, యువతతో కలిసి పనిచేయడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు" అని స్పష్టం చేశారు. తన పరిమిత కాలంలో దేశంలో శాంతి, స్థిరత్వం తీసుకురావడంలో యూనస్ సఫలమయ్యారని, ఇప్పుడు బాధ్యతలను కొత్త ప్రభుత్వానికి అప్పగించి రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగనున్నారని ఆయన వివరించారు. దీంతో యూనస్ రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

## రైతులకు పూర్తి రక్షణ...

అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.


ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా



బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది. ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్–ఎ–ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు. ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రష్యా చమురు కొనుగోళ్లు.. కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోలుకు సంబంధించి కేంద్ర మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పని చేయవని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందంటూ అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందించారు. ఇంధన కొనుగోళ్ల అంశం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. జర్మనీలోని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో పాల్గొన్న ఆయన ఓ ప్రశ్నకు బదులిస్తూ, చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ చాలా స్వతంత్రంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని అన్నారు. ఇంధన సమస్యల విషయానికి ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉందని వెల్లడించారు. చమురు కొనుగోళ్లకు సంబంధించి భారత్‌లోని కంపెనీలు యూరోప్‌తో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తాయని అన్నారు. ఖర్చులు, నష్టాలు, లభ్యతను చూసి వారి ప్రయోజనాలకు తగినట్లు కొనుగోళ్లు జరుపుతారని వెల్లడించారు.

ప్రతిఘటన తెలుగు దిన పత్రిక
సోమవారం 16 ఫిబ్రవరి 2026

## ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల మిస్సింగ్

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి, వరంగల్ ఎంపీగా కడియం కావ్య, పెదపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వంశీ కృష్ణ, నల్గొండ పార్లిమెంట్ స్థానంనుండి రఘువీర్ కందుకూరు, ఖమ్మం ఎంపీగా రఘురామ్ రెడ్డి మొదటిసారి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఇక నాగర్‌కర్నూల్ నుండి మల్లు రవి, మహబూబాబాద్ పార్లిమెంట్ నుండి బలరాం నాయక్, జహీరాబాద్ పార్లమెంట్ నుండి గెలిచిన సురేష్ షేట్కార్‌లు సీనియర్ ఎంపీలు.

### ముగ్గురు కీలక నేతలే..?

ఇక మరో ముగ్గురు రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ నుంచి పదవులు అలంకరించారు.. పార్టీ లో సీనియర్ నాయకురాలు ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రేణుక చౌదరి, తెలంగాణ యువజన కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు జోగినపల్లి అనిల్ కుమార్ యాదవ్, ఇటీవలే ఎన్నికైన అభిషేక్ సింఘ్వీ. ఈ ముగ్గురు కూడా పార్టీలో చాలా కీ రోల్ ప్లే చేసే సత్తా ఉన్న నాయకులే.. పార్టీ కోసం కష్టపడిన వారు పార్టీ లాయలిస్ట్‌లు అనే పేరు ఉన్న నాయకులే . అందుకే వారికి రాజ్యసభ సభ్యత్వాలు దక్కాయి.

### విమర్శలపై స్పందన కరువు..

ఐతే ఈ పదకొండు మంది ఎంపీలు రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కొత్త పాలసీ లపై ఘాటుగా విమర్శలు చేస్తుంటే స్పందించడం లేదనే విమర్శలు ఎక్కువవుతున్నాయి. ప్రభుత్వంపైనే కాదు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో పాటు మంత్రులపై ప్రతిపక్షలు సెటైర్లు విసురుతూ.. విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ ఎంపీలు ఏమాత్రం రియాక్ట్ అవ్వకపోవడంపై హస్తం పార్టీలో జోరుగా చర్చ సాగుతోంది.

### స్పందిస్తున్న నేతలు వీరేనా..

ప్రతి విషయంలో ప్రభుత్వం మంచి చేస్తున్నా తప్పుపడుతూ విపక్షాలు విరుచుకు పడుతుంటే పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు మాత్రం మౌనంగా ఉంటున్నారని, అందుకేనా పార్టీ వారికి టికెట్ లు ఇచ్చిందని కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఒక్క భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మాత్రమే అడపాదడపా విపక్షాలపై మండిపడుతూ వీడియోలు రికార్డు చేసి విడుదల చేస్తున్నారు. మరో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ హైదరాబాద్‌లో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప మిగతా ఎంపీలు ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ జోరుగా నడుస్తుంది.

### మొదటిసారి గెలిచిన యువ నేతలు

పార్లమెంటుకు ఎన్నికైన సీనియర్లు కూడా ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోక పోవడం విమర్శలు పాలవుతోంది. మొదటిసారి గెలిచిన యువ నేతలు గడ్డం వంశీ కృష్ణ, రఘువీర్, కడియం కావ్య అలాగే ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలు ఐతే ఇప్పటివరకు ఎక్కడ మాట్లాడిన దాఖలు కూడా కనిపించలేదని గాంధీభవన్ వేదికగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక సీనియర్ ఎంపీలు రేణుకాచౌదరి, మల్లు రవి, బలరాం నాయక్, సురేష్ షేట్కార్ లు సైతం తమకు అంత రాజకీయ అనుభవం ఉన్నా ఎక్కడా మాట్లాడకపోతుండటం అందర్నీ ఆశ్చర్చపరుస్తోంది.

### ముఖం చూపించి వెళ్లడం

ఇక అందులో చాలా మంది ఎంపీలు అసలు గాంధీభవన్ మెట్లు కూడా ఎక్కడం లేదు. కేవలం ఇన్ ఛార్జ్ వచ్చినప్పుడు నిర్వహించే సమావేశాల్లో ముఖం చూపించి వెళ్లడం తప్ప ప్రెస్ మీట్‌లు కూడా పెట్టడం లేదు. మరి వీరి మౌనంగా వెనుక మతాలబు ఏంటి..? పార్టీ ఎలాంటి డైరెక్షన్ ఇవ్వడం లేదని మౌనంగా ఉంటున్నారా? లేక గెలిచాం.. మన పని మనం చేసుకుందామని సైలెంట్ గా ఉండిపోతున్నారా? అన్నది కాంగ్రెస్ వర్గాలకు అంతుపట్టడం లేదంట. మరి ఆ యంగ్ ఎంపీలు, సీనియర్ సభ్యులు ఎప్పటికి వాయిస్ రైజ్ చేస్తారు? అసలు ఎప్పటికైనా మాట్లాడతారా? అన్నది చూడాలి.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదా..?

-మొదటిపేజీ తరువాయి

ప్రాసిక్యూషన్ కోసం డీవోపీటీ అనుమతి కోరుతూ సిట్ లేఖ రాసింది. తాజాగా ఐఏఎస్ అధికారుల క్రమశిక్షణ కమిటీ (డీవోపీటీ) నుంచి అనుమతులు వచ్చాయి.దీంతో మరోసారి ఫార్ములా ఈ కార్ రేసు కేసు తెరమీదకు వచ్చింది.

### కేటీఆర్ అరెస్టు తప్పదా?

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఆనాడు మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకు హెచ్ఎండీఏ నిధులు రూ.50 కోట్లను ఐఏఎస్ అరవింద్ కుమార్ విదేశీ కంపెనీకి బదిలీ చేసిన విషయం తెలిసిందే. తానే అలా చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు కేటీఆర్ సైతం అంగీకరించారు. ఈ కేసులో సిట్ అధికారులు ఏం చేస్తారు? అరెస్టు చేస్తారా? చేసుకోండని బీరాలకు పోయిన సంగతి అందిరికీ తెలిసిందే. కాగా, అరవింద్ కుమార్‌ను సిట్ ప్రాసిక్యూషన్‌కు తీసుకున్నాక ఆయన విచారణలో ఏం సమాధానం చెబుతారనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఆయన నోరు విప్పితే నాడు మున్సిపల్ మంత్రి ఆదేశాలు ఇచ్చినందున ఆయన అరెస్టు తప్పదా? అని సందేహాలు నెలకొన్నాయి. సరిగ్గా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు లేదా మరల జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు ఫార్ములా ఈ కార్ రేసు కేసు హడావుడి ఉంటుందని ప్రస్తుతం జోరుగా చర్చ జరుగుతున్నది. ఎన్నికలు ఉన్న సమయంలోనే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని అధికార కాంగ్రెస్ ఇబ్బంది పెడుతోందని.. తద్వారా ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నదని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేశారని.. తాజాగా మరోసారి ఫార్ములా ఈ కార్ రేసు కేసును తెరపైకి తెస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికలే టార్గెట్‌గా రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేసి ఆ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని చూస్తున్నారని కారు పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు.ఒకవేళ కేటీఆర్ అరెస్టు జరిగితే రాష్ట్రంలో ఎటువంటి పరిణామాలు నెలకొంటాయి..జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అది ఎలా ప్రభావితం చూపుతుందో అన్న చర్చ జరుగుతున్నది.

## రేవంత్ రెడ్డి ఒక్కడే మొనగాడా?

ప్రతిఘటన, హైదరాబాద్



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల విజయోత్సవ ర్యాలీలో 'మర్యాదగా ఇస్తే మంత్రి పదవి ఇవ్వండి. లేకుంటే డైరెక్ట్ ముఖ్యమంత్రి పదవి ఎక్కుతా' అంటూ సీఎం రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్కసారిగా ఈ వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడే మొనగాడా? 'పదేండ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా' అని చెప్పుకోవడం తప్పు కాదా? అంటూ రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. 'అలా మాట్లాడి మమ్మల్నే కాదు.. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను సైతం అవమానించారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా రేవంత్ రెడ్డి మొనగాడైతే.. పార్టీలోనూ ఆయనే గట్టొడైతే.. మహబూబ్‌నగర్ ఎంపీ సీటు ఎందుకు ఓడిపోయిందని నిలదీశారు. రేవంత్ బలమైన వ్యక్తి అయితే సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరిలో ఎంపీగా ఎందుకు ఓడిపోయారని ఎద్దేవా చేశారు.అదేవిధంగా ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు గెలవలేకపోయిందన్నారు. టీపీసీసీ చీఫ్‌గా రేవంత్ ఉన్న సమయంలో హుజూరాబాద్, మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్‌లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. అది పార్టీ కార్యకర్తల చెమట చుక్కల ప్రతిఫలమేనని చెప్పారు. పదేండ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ అనడం పెద్ద తప్పని.. ఈ విషయంలో రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి వర్సెస్ రాజగోపాల్ రెడ్డిగా వ్యవహారం కంటిన్యూ అవుతుందని చెప్పాలి.

# నేను పాలకుడిని కాదు.. సేవకుడిని మాత్రమే..

-మొదటిపేజీ తరువాయి



"నేనే రాజు.. నేనే మంత్రి" అంటూ తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, ఆ మాటలకు అసలు అర్థం బాధ్యత స్వీకరించడమేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల గెలుపోటములకు తానే బాధ్యత వహిస్తానని ప్రకటించిన నేపథ్యంలో, ప్రజలు 90 శాతం ఫలితాలను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఇచ్చారని, ఇది తన పనితనానికి ప్రజలు ఇచ్చిన గీటురాయి అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొందరు ఈ విజయాన్ని జీర్ణించుకోలేక ప్రజల తీర్పును అవమానిస్తున్నారని, కానీ పేదలు తనపై ఉంచిన నమ్మకమే ఈ విజయానికి మూలమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సామాజిక న్యాయం , దళితుల సాధికారతపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన వారికి భిన్నంగా, నేడు అదే దళితుడిని అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టామని గుర్తు చేశారు. ఒకప్పుడు దళితులు రాష్ట్రాన్ని నడపలేరని హేళన చేసిన వారే, నేడు అదే దళితుడిని 'అధ్యక్షా' అని పిలిచి మైక్ అడిగే పరిస్థితిని తాము కల్పించామని, ఇది అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప అవకాశమని కొనియాడారు. ప్రభుత్వంలో ఎస్సీ వర్గాలకు 30 శాతం ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, నలుగురు మంత్రులకు అవకాశం ఇచ్చామని చెప్పారు. 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను తాము పరిష్కరించడం వల్లే, నేడు బుడిగ జంగాల వంటి వెనుకబడిన వర్గాలకు ఎంబీబీఎస్ సీట్లు అందుతున్నాయని, ఈ మార్పు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన ఆకాంక్షించారు. రాబోయే 20 ఏళ్లు కూడా తాను పేదల కోసమే పని చేస్తానని, ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు తన సేవలు కొనసాగుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. పరిపాలనలో డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్ అధికారులుగా పేదల పిల్లలను చూడాలన్నదే తన కల అని, అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. గెలిచినప్పుడు విర్రవీగడం, ఓడిపోయినప్పుడు కుంగిపోవడం తన నైజం కాదని, 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజలకు దూరంగా లేనని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో తనపై బాధ్యత మరింత పెరిగిందని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అంకితభావంతో పనిచేస్తానని రేవంత్ రెడ్డి ఈ సభ ద్వారా ఉద్ఘాటించారు. 20 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో లంబాడా యువకులు అండగా నిలబడ్డారని గుర్తు చేసుకున్నారు.. ఇప్పటికీ కరెంట్ లేని తండాలు ఉన్నాయని.. మానవ జాతి శాంతి మార్గంలో నడవాలి.. శాంతి, భక్తితో సామర్గంతో అభివృద్ధి పదంలో నడవాలని సంత్ సేవలాల్ మహారాజ్ స్ఫూర్తి నింపారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటు, పునర్నిమాణంలో లంబాడాల పాత్ర ఎవరు తీసిపోలేనిది.. తుడిచి పెట్టలేనిదన్నారు. దళితులతో పాటు గిరిజనులకు మేలు జరగాల్సి ఉందని.. సముచిత స్థానం.. గౌరవం ఇవ్వాలన్నారు. అన్ని తండాలకు బీటీ రోడ్లు ఉన్నాయి. ప్రణాళిక బద్దంగా ప్రతీ తండాలో పాఠశాల ఉండాలి.. భవనం కోసం ఏర్పాట్లు చేయాని సూచించారు. గ్రామ పంచాయతీ లకు భవనం ఉండాలి.. గూడెం అయినా తండా అయినా గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "87 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు గ్రూప్ 1లో ఉద్యోగాలు పొందారు.. 70 వేల ఉద్యాగాలు ఇచ్చాం.. చాలా మంది లంబాడాల ఇంట్లో ఇందిరా గాంధీ ఫోటో ఉంది.. ఇందిరా గాంధీ ఇచ్చినట్టు భూమి ఇవ్వడానికి భూమి అందుబాటులో లేదు.. మీకు సంక్షేమం తో పాటు చదువు ఇవ్వడానికి సిద్ధం.. చదువుకోవడానికి ఏం కావాలో నేను మద్దతు ఇస్తా.. యుక్త వయసులో కష్టపడి చదవండి.. ఉన్నతాధికారుల్లో కీలక పదవులు ఇచ్చా.. వాళ్ళు మీకు ఆదర్శంగా ఉండాలి అని కీలక పదవులు ఇచ్చా.. నేనే మంత్రి. నేనే రాజు.. అంటే నేను మున్సిపల్ మంత్రిని తెలియజేస్తున్నా.. మున్సిపాలిటీలన అభివృద్ధి చేస్తా.. గెలిస్తే ఉప్పొంగను.. ఓడిపోతే కుంగిపోను.. అన్ని హోదాలు చూశా.. పేదల సంక్షేమం కోసం పని చేస్తా.. సంత్ సేవలాల్ మహారాజ్‌కి పుణ్యక్షేత్రం లేదు.. నల్లమల ప్రాంతంలో సంత్ సేవలాల్ మహారాజ్ క్షేత్రం కోసం 20 ఎకరాలు ఇచ్చాం.. వచ్చే ఏడాది ఈ తేదీకి ప్రారంభం చేసుకుందాం.. 2027 ఫిబ్రవరిలో సంత్ సేవలాల్ మహారాజ్ క్షేత్రం ప్రారంభిం చుకుందాం.." అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# మేం ఒక్క మున్సిపాలిటీ గెలిస్తే కాంగ్రెస్ ఆ సీటును లాక్కున్నది..

-మొదటిపేజీ తరువాయి

ఉండడంతో అది తేలేంత వరకు ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని కామన్ సింబల్ మీద పోటీ చేయాలన్నది జాగృతి ఉద్దేశం. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్‌తో కలిసి పోటీచేస్తుందా?.. లేక కొత్త పార్టీతో సంప్రదింపులు జరుపుతుందా?.. అనేది జాగృతి ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. విద్యార్థులకు వార్షిక పరీక్షల షెడ్యూలు ఉన్నందున ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఆ తర్వాతనే నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని కల్వకుంట్ల కవిత వ్యక్తం చేశారు

### సేవాలాల్ దేశ వ్యాప్తంగా బంజారా జాతి మేలు కోసం కృషి

సేవాలాల్ ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, సంఘ సంస్కర్త కూడా అని అన్నారు. బంజారా జాతి మేలు కోసం పోరాడిన సేవాలాల్ పాత్యాంశం దేశ వ్యాప్తంగా ఉండాలని డిమాండ్ చేశారు. బంజారాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఆధ్మాత్మిక గురువులు పరలోకం గురించే చెబుతారని, కానీ సేవాలాల్ ఇహలోకం కూడా ఎలా ఉండాలో చెప్పేవారన్నారు. ఆనాడు బ్రిటీష్ వాళు ట్రైబల్స్ ను క్రిమినల్ ట్రైబ్స్ అని ఉంటే ఖడ్గం ఎత్తి పోరాటం చేశారని పేర్కొన్నారు. సేవాలాల్ దేశ వ్యాప్తంగా బంజారా జాతి మేలు కోసం కృషి చేశారన్నారు. గోర్ భోళి భాషను కచ్చితంగా 8 వ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పేదరికాన్ని నిర్మూలించాలంటే ప్రత్యేక కార్యాచరణతో ప్రత్యేక ఫండ్ ను కేటాయించాలని ప్రభుత్వాలను కోరారు. అన్ని పార్టీలు బంజారా శాఖను పెట్టుకుంటాయని తెలిపారు. మన తండాల్లో మన రాజ్యం అని తెలంగాణ వచ్చాక చేసుకున్నామన్నారు. యువత తండాల్లో వెలుగులు నింపేలా నాయకత్వం చేపట్టాలని, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వారు పోటీ చేయాలని పిలుపు నిచ్చారు. లీడర్ షిప్ కావాలనుకునే యువత గ్రామాల్లో ఉండాలని, తండాలను గ్రామపంచాయి తీలుగా చేసుకున్నప్పటికీ సరైన వసతులు మాత్రం లేవు అన్నారు. ఈ పరిస్థితి మారాలంటే ముఖ్యమంత్రి ప్రతి తండా కు రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తండాల్లో రేషన్ షాప్ లు, గ్రామపంచాయితీ, అంగన్ వాడీలు నిర్మించా లన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బంజారాలకు 5 సీట్లు అంటున్నారని, అందులో అసలు లాజిక్ లేదన్నారు.

### శ్వేత పత్రం విడుదల చేయాలి

బంజారాలకు జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రెండేళ్లలో అడ్మిషన్లు, ప్రమోషన్లు, ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు ఇచ్చారా? శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. స్వాభిమానం అంటే మన సాంస్కృతిక ప్రతీకలు రాజధానిలో ఉండాలన్నారు. అచ్చంపేట అడవుల్లో 20 ఎకరాల్లో సేవాలాల్ స్మారకం పెడతామంటున్నారని, హైదరాబాద్ లో కూడా విగ్రహం పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎప్పుడు కూడా బంజారాలు లేని మంత్రివర్గం ఉండేది కాదని, కానీ ఈ ప్రభుత్వంలో దారుణంగా లంబాడీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. వెంటనే వారికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 12 లక్షలు అన్నారు.

### ఎస్టీలకు అవకాశం ఇస్తాం

కానీ ఎవరికీ రాలేదన్నారు. కాంట్రాక్ట్ లలో ఎస్టీలకు అవకాశం ఇస్తామని చెప్పి చేయలేదు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జాగతో పాటు 6 లక్షలు ఇస్తామన్నారు..కానీ ఉన్న ఇళ్లనే గుంజుకునే పరిస్థితికి తెచ్చారని ఆరోపించారు. అసైన్డ్ భూముల విషయంలో కూడా అన్యాయంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏ ప్రాజెక్ట్ వచ్చిన సరే అసైన్డ్ భూములను ముందుగా లాక్కుంటున్నారని మండిపడ్డారు. అసైన్డ్ భూముల విషయంలో సీఎం ఒక స్టాండ్ తీసుకోవాలని, పోడు పట్టాల పంపిణీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ పేరుతో, ఆదివాసీల పేరుతో, ఎరుకల తెగ పేరుతో ఏర్పాటు చేస్తామన్న మూడు కార్పొరే షన్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. నల్గొండ, నిజా మాబాద్, ఖమ్మం, మహబూబాబాద్ లో ఐటీడీఏ లు పెట్టాల న్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం, అడిగే వాళ్లు ఉండకూడదా? కాంగ్రెస్ నాయకులరా మీకన్నా కూడా ప్రతిపక్షం వారినే సీఎం ముందు కలుస్తున్నాడు?మిమ్మల్ని పట్టించుకోవటం లేదు.. ఒక్కసారి ఆలోచన చేయండి అని సూచించారు.

### ఓటర్లకు మీరిచ్చిన హామీల సంగతేంటి?

మీకు నిధులు రాకపోతే ఓటర్లకు మీరిచ్చిన హామీల సంగతేంటి? ఇట్ల ప్రతిపక్షాలు ఉండకుండా చేసే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, ఏ పార్టీలో గెలిచిన సరే బీఆర్ఎస్ లోకి చేర్చుకొని వెగటు పుట్టేలా చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అలాగే చేస్తోంది. వారికి కూడా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతిపక్షాలను, అడిగే వారిని ఉండనివ్వాలని కోరారు. ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్ ను మొక్కుబడిగా ఒక్కసారి మాత్రమే పెట్టారని వారికి పనికి వచ్చే పనులు ఏమీ చేయటం లేదని నిలదీశారు. సేవాలాల్ ఇచ్చిన సందేశం ప్రకారం మనం సమాజంలో ముందుకు పోవాలని, కచ్చితంగా మీ ఆశీస్సులతో జాగృతి ముందుకు వెళ్తుందన్న నమ్మకం ఉందన్నారు.

# రాహుల్‌వి నెగటివ్ రాజకీయాలు

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు, ఎగుమతిదారుల్లో అనవసర భయాందోళనలు కలిగించేందుకు రాహుల్ కుటిల ప్రయత్నం చేస్తున్నారని ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. నెగటివ్ రాజకీయాల ద్వారా.. దేశ పురోగతిని వెనక్కు లాగేందుకు రాహుల్ కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని, అందుకే అన్నదాతలు, ఎగుమతిదారులను తప్పుదోవ పట్టించేందుకు రాహుల్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని కేంద్ర మంత్రి తెలిపారు.

### దేశంలో 7 మెగా టెక్స్ టైల్ పార్కులు

ప్రస్తుతం భారత్ రూ.4 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను ఎగుమతి చేస్తోందని, 38 అభివృద్ధి చెందిన దేశాల పరిధిలోని 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా రూ.45 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ మార్కెట్‌కు అవకాశాలు ఏర్పడ్డాయని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 7 మెగా టెక్స్ టైల్ పార్కులను అభివృద్ధి చేస్తోందని, ఇందులో ఒకటి తెలంగాణలోని వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పేరుతో డెవలప్ అవుతోందని కేంద్ర మంత్రి వివరించారు. అమెరికా, ఇతర దేశాలతో కుదురుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగి, వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పన జరుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

### యువతకు ఉద్యోగాలు రావడం రాహుల్ గాంధీకి ఇష్టంలేదా?



దీని వల్ల తెలంగాణకు కూడా పెద్దమొత్తంలో లబ్ధిచేకూరనుం దన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందడం, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావడం రాహుల్ గాంధీకి ఇష్టంలేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఒకవైపు వస్త్ర పరిశ్రమ ఎగుమతిదారులను, మరోవైపు పత్తి డిమాండ్ తగ్గుతుందని రైతులను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి ఫైరయ్యారు. వాస్తవమేంటంటే.. భారత వస్త్ర పరిశ్రమ రంగంలో విస్తారమైన వృద్ధి అవకాశాలు ఉన్నందున భారత పత్తికి డిమాండ్ నిరంతరం పెరుగుతుందని, దీని ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని, కాబట్టి భారతీయ పత్తి రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు.

### 100 ఎన్నికల్లో వరుస పరాజయాలు

దేశ అన్నదాతల విషయంలో అన్యాయంగా వ్యవహరిం చినందుకు కాంగ్రెస్ సిగ్గుపడాలని విమర్శించారు. ఇప్పటి వరకు వరుసగా 100 ఎన్నికల్లో వరుస పరాజయాల తర్వాత రాహుల్ గాంధీ నిరాశ, నిస్పృహలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కిషన్ రెడ్డి ఎద్దేవాచేశారు. ప్రధాని మోడీపై ఉన్న వ్యతిరేకతను దేశంపై వ్యతిరేకతగా రాహుల్ మలుచుకున్నారని ఫైరయ్యారు. అందుకే.. 11 ఏళ్లుగా దేశం సాధిస్తున్న ప్రగతిని చూసి జీర్ణించుకోలేక, అధికారం దక్కదన్న అసహనంతో.. దేశంలో అన్నదాతలను, ఎగుమతి దారులను రెచ్చగొట్టేందుకు విఫలయత్నం చేస్తున్నారని, వీటిని కూడా ప్రజలు తిప్పికొడతారని కిషన్ రెడ్డి తెలిపారు.

## సంపాదకీయం

# అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గిందా

భారత్–అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో భారత్‌పై అమెరికా టారిఫ్‌లు 18 శాతానికి తగ్గాయి. ఇక అదే సమయంలో అమెరికా భారత్‌పై మరో ఒత్తిడి పెంచింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు తగ్గించాలని ఆదేశించింది. భారత్‌తో సంబంధం లేకుండానే డొనాల్డ్ ట్రంప్.. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు తగ్గిస్తోందని ప్రకటించారు. అయితే దీనిపై భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. మంత్రి పీయూష్ గోయల్ మాత్రం రష్యా ఆయిల్ కొనుగోలు ట్రేడ్‌లో భాగం కాదని ప్రకటించారు. భారత్?అమెరికా మధ్య ఇటీవల మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దానికి ముందు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% టారిఫ్‌లను 18%కి తగ్గించారు. వాణిజ్య ఒప్పందం తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. భారత్ రష్యా ఆయిల్ కొనుగోలు తగ్గించి అమెరికా, వెనెజువెలా నుంచి కొంటుందని ప్రకటించారు. దీనిపై భారత్ అధికారికంగా స్పందించకపోయినా, గణాంకాలు మార్పును నిర్ధారిస్తున్నాయి. పుతిన్ దీన్ని భారత నిర్ణయంగా గుర్తించారు. 2025 డిసెంబర్‌లో రష్యా నుంచి 2.7 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ దిగుమతి చేసుకుంది. నవంబర్‌లోని 3.8 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ కొనుగోలు చేసింది. అంటే నెల రోజుల్లో ఆయిల్ దిగుమతి 27% తగ్గించింది. మొత్తం భారత ఆయిల్ దిగుమతిలో రష్యా వాటా 34% నుంచి 24.9%కి పడిపోయింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 15% కొనుగోలు తగ్గింది. 38 నెలలుగా రష్యా నుంచి జరుగుతున్న కొనుగోలులు ఇదే తక్కువ. అమెరికా నుంచి 2025 డిసెంబర్ దిగుమతులు 2024తో పోలిస్తే 31% పెరిగాయి. రష్యా నుంచి 15 శాతం తగ్గితే.. అమెరికా నుంచి దిగుమతి రెట్టింపైంది. వెనెజువెలా కూడా ప్రధానంగా చేరుతోంది. ఇది ట్రంప్ వాగ్దానాలకు సమానంగా ఉంది, కానీ ఆర్థిక లాభాలు ప్రశ్నార్థకం. రష్యా ఆయిల్ రవాణా ఖర్చు అమెరికా ఆయిల్ షిప్పింగ్ చార్జీలతో పోలిస్తే సగం ఉంటుంది. రష్యా నుంచి మనం రూపాయిల్లో కొనుగోలు (పెట్రో?రూపీ ఇన్వెస్ట్‌మెంట్) చేశాం. ఆ రూపాయలను కూడా రష్యా భారత్‌లోనే ఇన్వెస్ట్ చేసింది. అమెరికా నుంచి డాలర్లలోనే లావాదేవీలు జరుపుతున్నాం. ఇక అమెరికా నుంచి రవాణాకు భారత్ బ్యారెల్‌కు 4 నుంచి 5 డాలర్లు అదనంగా చెల్లించాలి. వెనెజువెలా ఆయిల్ కొంటే బ్యారెల్‌కు 10 డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. రష్యా ఆయిల్ తక్కువగా వస్తున్నా.. అమెరికా ఒత్తిడి కారణంగానే మోదీ రష్యా ఆయిల్ తగ్గించి అమెరికా ఆయిల్ పెంచినట్లు చర్చ జరుగుతోంది. ఆయిల్ తగ్గుదల అమెరికా ఒత్తిడికి సూచన. తదుపరి రష్యా ఆయుధాలపై ఆంక్షలు, అమెరికా సామగ్రిని కొనుగోలు డిమాండ్ రావచ్చు. ఇది భారత విదేశాంగ వ్యూహాన్ని పరీక్షిస్తుంది. ఇదిలా ఉంటే భారత్‌కు రష్యా ఆయిల్ దిగుమతి తగ్గింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 2025లో 15% తగ్గుదల నమోదైంది. నవంబర్?డిసెంబర్ మధ్య 27% తగ్గుదల. నమోదైంది. ఇక ఇదే సమయంలో అమెరికా దిగుమతులు 31% పెరిగాయి. దీంతో భారత్ అమెరికా ఒత్తిడికి తలొగ్గుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రష్యా, ఇరాన్ నుంచి బ్యారెల్ ఆయిల్ రవాణాకు షిప్పింగ్ చార్జి ఒక డాలర్ ఖర్చు అయ్యేది. అమెరికా, వెనెజువెలా నుంచి రవాణ చేయడానికి 3 నుంచి 5 డాలర్లవరకు కర్చు చేయాల్సి వస్తుంది. దీంతో భారత్‌పై రవాణా భారం మూడు రెట్లు పెరుగుతుంది. ఇక రష్యా, ఇరాన్ నుంచి భారత్ రూపాయల్లోనే ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అమెరికా నుంచి కొనాలంటే డాలర్లలో కొనాలి. రష్యా రూపాయలను భారత్‌లోనే పెట్టుబడి పెట్టేలా రిజర్వు బ్యాంకు అవకాశం కల్పించింది. దీంతో మన దేశంలో పెట్టుబడులు పెరిగాయి. డాలర్‌లో కొనుగోళ్లు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతాయి. రష్యా వ్యవస్థ ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రవాహాన్ని పెంచుతుంది. అమెరికా మార్పు దీర్ఘకాలిక ఖర్చులు పెంచి, ఆర్థిక సమతుల్యాన్ని భంగపరుస్తుంది. ఆయిల్ మార్పు భవిష్యత్ ఆయుధ కొనుగోళ్లలో అమెరికా ఒత్తిడికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరాన్ ఆంక్షల్లా రష్యా మార్పు భారత వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని పరిమితం చేస్తుంది. చైనా, యూరప్ కొనుగోళ్లు కొనసాగుతుంటే భారత్ పై మాత్రమే అమెరికా ఒత్తిడి చేయడం గమనార్హం. స్వాతంత్ర్య నిర్ణయాలు ఆర్థిక ఒత్తిడికి గురవకూడదు. రష్యా ఆధారం తగ్గడం ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఆత్మనిర్భర్ ఎనర్జీ, వైవిధ్యమైన మూలాలు అవసరం. అమెరికాకు పూర్తి తలొగ్గడం దీర్ఘకాలిక ప్రమాదం. సమతుల్య వాణిజ్యం, ఆర్థిక స్వాతంత్ర్యం కీలకం.

# నూతన ఆవిష్కరణల రూపకర్త



గెలీలియో గెలీల ఇటలీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త, గణిత జ్ఞుడు, భౌగోళిక శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త. టెలిస్కోపు (దూరద ర్శిని) ను వాడుకలోకి తెచ్చాడు. గెలీలియో గెలీలి (జననం 1564 ఫిబ్రవరి 15..మరణం 1642 జనవరి 8) ఇటలీలోని పీసా నగరంలో జన్మించాడు. చిన్న వయసులో తండ్రి వద్దనే విద్యాభ్యాసం చేశాడు. తరువాత పీసా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థిగా చేరాడు. అయితే అక్కడి గణితశాస్త్ర ఉపన్యాసాలకు ప్రభావితుడై వైద్యవిద్యను విడిచి, గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. ఆ తరువాత అక్కడే గణితశాస్త్రంలో ఉపన్యాసకులుగా చేరాడు. గెలీలియో కాలం అనగా 16 వ శతాబ్దం వరకు క్రీ.పూ. 4వ శతాబ్దంలో గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే ప్రాచుర్యంలో ఉండేవి. సృష్టిలోని సత్యాలనన్నిటినీ స్వచ్ఛమైన ఆలోచనల ద్వారా మాత్రమే వివరించ వచ్చును. ప్రయోగాల ప్రమేయం ఏ మాత్రం అవసరం లేదన్నది అరిస్టాటిల్ సిద్ధాంతాల్లోని పెద్ద లోపం. అరిస్టాటిల్ సిద్ధాంతంతో ఏకీభవించని గెలీలియో పీసా గోపురం 180 అడుగుల ఎత్తు పైనుంచి 100 పౌండ్లు, 1 పౌండు బరువు గల రెండు ఇనప గుండ్లను ఒకేసారి క్రిందికి వదలి, అవి రెండూ ఒకే కాలంలో భూమిని చేరుకుంటాయని ప్రయోగం ద్వారా నిరూపించాడు. గురుత్వ త్వరణం గూర్చి ఆ కాలం నాటికే అర్థం చేసుకో గలిగాడు. 20 సంవత్సరాల వయసులో అయన ఒక రోజు ప్రార్థన కోసం చర్చికి వెళ్ళాడు. చీకటి పడుతున్న వేళలో చర్చి సేవకుడు దీపాలు వెలి గించగా ఎన్నో దీపాలు చర్చి పైభాగం నుండి వ్రేలాడుతూ ఉన్నాయి. ఆ దీపాలు ఉయ్యాల మాదిరి అటు, యిటూ ఊగటం గమనించాడు. వాటి డోలనా సమయాలు ఒకటేనని లెక్క వేశాడు. గెలీలియో కాలంనాటికి కచ్చితంగా కాల నిర్ణయం చేసే గడియారాలు లేనప్పటికి ఆయన డోలన కాలాలను గణించటం విశేషం. వైద్య విద్యార్థి కాబట్టి, నాడి కొట్టుకోవటం, గుండె కొట్టుకోవటం గురించి పరిచయం ఉంది కాబట్టి కాల నిర్ణయాన్ని తేలికగా చేయగలిగాడని అనుకోవచ్చు. ఈ పరిశీలన ఆధారంగా గెలీలియో “పల్స్ మీటరు” రూపొందించాడు. పాండువా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర ప్రధానాచార్యునిగా చేరాడు. అక్కడే గెలీలియో యాంత్రిక శాస్త్రం రచించాడు. ఇది సామాన్యులకు కప్పీలు, తులాదండాలు, వాలుతలాల ద్వారా బరువులు సులభంగా ఎత్తడానికి ఉపకరించింది. ఆ సమయంలోనే వాయు థర్మామీటర్ ను, పల్లపు ప్రాంతం నుంచి ఎత్తుకు నీటిని చేరవేసి వ్యవసాయానికి ఉపయోగించే యంత్రాన్ని, గణితంలో వర్గాలు, వర్గమూలాలు కనుగొనే కంపాస్ పరికరాన్ని కనుగొన్నారు. ఆ సమయంలోనే లోలకాలు, వాయు తలాలపై కూడా కీలకమైన ప్రయోగాలు చేశాడు. గెలీలియో మొట్టమొదటి నాణ్యత గల టెలిస్కోప్ నిర్మాత. ఆయన టెలిస్కోప్ గురించి విని సింగ్ ఆరోరియా మహారాజు వెనిస్ కు రమ్మని కబురు చేశాడు. ఆయన టెలిస్కోప్ చూసి ఎంతోమంది ఆశ్చర్య పడ్డారు. వెనిస్ చర్చి పైభాగానికి వెళ్ళి ఎంతో దూరంలో ఉన్న నౌకలను పది రెట్లు దగ్గరగా ఎంతో మంది గెలీలియో టెలిస్కోప్ ద్వారా చూడ గలిగారు. ఆయనను ప్రశంసించారు. ఈ టెలిస్కోప్ గెలీలియో పరిశోధనలో ముఖ్యమైనది. ఎన్నో విశ్వ రహస్యాలను గెలీలియో ఛేదించ గలిగాడు. బృహస్పతి గ్రహానికి ఉన్న ఉపగ్రహాలను గెలీలియో చూడగలిగాడు. గెలీలియో అప్పుడే కనుగొన్న టెలిస్కోపు ద్వారా శుక్రగ్రహ ఉపగ్రహాలను ప్రజలకు చూపించి నికోలస్ కోపర్నికస్ సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ధృవీకరించాడు. పాలపుంతలో కోట్లాది నక్షత్రాలు ఉన్నాయని ఊహించి చెప్పగలిగాడు. ఈ టెలిస్కోప్ ను ఉపయోగించి సేకరించిన సమాచారాన్ని బట్టి కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతను బలపరిచాడు. క్రీ.శ 1616 లో గెలీలియో, సూర్యుడే కేంద్రమని సూర్యుని చుట్టే భూమి తిరుగుతుందని నిర్ద్వందంగా ప్రకటించాడు. అప్పటికే మత గ్రంథాలలో ప్రముఖ స్థానాన్ని పొందిన భూకేంద్రక సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నందుకు కోపర్నికస్ సిద్ధాంతాన్ని నిషేధించి, కొందరు మతాధికారులు గెలీలియో ప్రయోగాలు మత వ్యతిరేకమైనవని తీర్మానించారు. తన ప్రయోగాలను ఎన్నటికీ బహిర్గతం చేయనని ప్రమాణం తీసుకున్నారు. ఈ ప్రకటనకు ఆగ్రహం చెందిన చర్చి మతాధికారులు గెలీలియో ఎటువంటి ప్రకటనలు చేయకూడదని ఆంక్షలు విధించారు. దీంతో క్రీ.శ.1630 వరకు గెలీలియో నోరు విప్పలేక పోయాడు. అయినా ఆయన తన వాదాలను విడిచి పెట్టలేదు. వాటిని పుస్తక రూపంలో వెలువరించాడు. నిర్భయంగా తాను వాస్తవమని నమ్మిన శాస్త్రీయ విషయాలను వెల్లడించాడు. అయితే ఈ గ్రంథాన్ని ప్రజలు కోపర్నికస్ సిద్ధాంతాన్ని సమర్థించేదిగా భావిస్తున్నారని తెలుసుకున్న మతాధికారులు దీని ప్రచురణను నిలిపివేయడమే కాకుండా గెలీలియోకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. క్రీ.శ. 1637 లో పాపం గెలీలియో గుడ్డి వాడయ్యాడు. అంతటి మహానుభావుడు శిక్షను అనుభవిస్తూనే 1642, జనవరి 8 తేదీన తన 78వ ఏట మరణించారు. శాస్త్రీయ వాస్తవాలను తెలియజేసి ఈ ప్రపంచమంతా వెలుగులు నింపాలని ప్రయత్నించిన ఒక మహా మనిషిని మూర్ఖత్వం బలిగొంది.

# అలుపెరుగని పోరాట యోధుడు



నరెడ్ల శ్రీనివాస్ అంటే తెలియక పోవచ్చు కాని, లోక్ సత్తా శ్రీనివాస్ అనగానే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. చాలా మంది ఆయనను లోక్ సత్తా శ్రీనివాస్ అనే పిలిచేవారు. సామాజిక న్యాయం, ఉద్యమాలకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచారు. ఉత్తర తెలంగాణలో గత ఆనాలుగు దశాబ్దాలుగా కొనసాగిన సామాజిక ఉద్యమాలతో ఆయన భాగస్వామ్యం లేని ఉద్యమమే లేదంటే అతిశయోక్తి కాదు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో గత పాతికేళ్లుగా ఆయనకు విడదీయరాని సంబంధం ఉంది. లోక్ సత్తా అంటే శ్రీనివాస్. శ్రీనివాస్ అంటే లోక్‌సత్తా అని పేరెన్నికగన్నారు. అవినీతి, అన్యాయాలు అక్రమాలపై నిరంతరమైన పోరాటాలు చేశారు. ఎన్నో విజయాలు సాధించారు. కరీంనగర్‌లో ఉన్న అన్ని ఉద్యమ వేదికలు ఆయనవే. గత సామాజిక ఉద్యమాలతో ఆయనకు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. ఆయన ప్రతి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వాస్తవానికి ఉద్యమాలను నిర్మించారంటే సమం జసంగా ఉంటుంది. ఉద్యమాల నిర్వహణలో అలుపెరగక, ఏనాడూ రాజీపడక, మొక్కవోని ధైర్యంతో, చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో, అకుంఠిత కార్యదీక్షతో, అంకితభావంతో, అన్నింటినీ మించి చిత్తశుద్ధితో, ఉద్యమాలలో మమేకమైన పోరాటయోధుడు. 1955లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో నిరుపేద కుటుంబంలో నరెడ్ల శ్రీనివాస్ జన్మించిన శ్రీనివాస్... యూనియన్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ మీద కొంత కాలంగా రాష్ట్రం విడిచి వెళ్ళిన సందర్భంలోనూ, ఏనాడూ ఉద్యమ కార్యాచరణను ఆయన వదిలిపెట్టలేదు. వినియోగదారుల మండలి తరపున వందలాది కేసులు వేసి హక్కులను పరిరక్షిం చేందుకు కృషి చేశారు. అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించడంలో కృషి చేసిన వారిని సన్మానించి ప్రోత్స హించేవారు. పాలకుల తప్పులను, ప్రభుత్వ పాలసీల్లోని లోపాలను ఎత్తిచూపడంలో, ప్రజా సమస్యలతో పాటు, సామాన్య బాధితుల న్యాయం కోసం పోరాడ డంలో ఆయన వ్యక్తిత్వం అనన్య సామాన్యం. ఉమ్మడి రాష్ట్ర వినియోగ దారుల మండలి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందరికీ అందు బాటులో ఉండేలా కిరాయి ఇల్లు వేదికగా, కరీంనగర్ వినియోగ దారుల మండలి నిర్వాహక బాధ్యునిగా, వేలాది కేసులను ఆయన పరిష్కరించారు. అన్యా యానికి గురైన వారు తమకు న్యాయం తప్పక జరుగుతుందని నమ్మకంతో, లోక్ సత్తా ఆఫీసును వెతుక్కుంటూ వచ్చేవారు. వారి సమస్య పరిష్కారం అయ్యే దాకా సలహాలు సూచనలు అందించ డమే కాక, వెంట ఉండి సహకరించే వారు. హుజురాబాదులో జన్మించిన 69ఏళ్ళ శ్రీనివాస్.. విద్యార్థి జీవితంలోనే ప్రగతిశీల భావాలు కలిగి, ఆనాటి పోరాట, విప్లవ యోధుల సాహచర్యంతో ఎదిగారు. 1970వ దశక ప్రారంభంలో మిత్రులతో కలిసి హుజురాబాద్‌లో సాహితీ సంస్థ స్థాపనకు చొరవ చూపి, మహాకవి శ్రీశ్రీని ఆహ్వానించి, హుజురాబాద్ లో సమావేశాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి, కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగంలో చేరారు. ప్రగతి శీల, భావజాల పరిధిని విస్తృత పరుచుకుని, తన లాంటి భావాలున్న వారితో జత కట్టారు. ఒకనాడు జర్నలిస్టులకు వేదికగా, ఎందరో జర్నలిస్టులను తయారు చేసి, జర్నలిస్టుల తయారీ కర్మాగా రంగా విలసిల్లిన, విజయ కుమార్ సంపాదకత్వంలో వెలువరించిన ‘జీవగడ్డ పత్రికలో వారం వారం ‘పెన్నుపోటు’ పేర కాలమిస్టు గా పని చేశారు. ఆకాలంలో జీవగడ్డలో పని చేసిన అల్లంనారాయణ, ఘంటా చక్రపాణి, ఆనాడు జిల్లాలో విధులు నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్టు మిత్రులు దేవులపల్లి అమర్, దామెర్ల సాయిబాబా, ఎస్. కే.జకీర్ తదితరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగ దారుల పరిరక్షణ చట్టం కింద, రశీదో, బిల్లో, ఏ చిన్న ఆధారం తోనైనా సరే, ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోస పోయిన వినియోగ దారులకు లక్షలాది రూపాయల నష్ట పరిహారాలు వచ్చేలా కృషి చేశారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని మరొక ఆయుధంగా చేసుకుని సామాన్యు లకు అండగా నిలిచారు. ఈ చట్టం కింద భూ కబ్జాలు, గ్రానైట్ రాళ్ళ సంభకోణాల లాంటివి బహిర్గత పరిచి, ప్రభుత్వానికి కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చారు. లోక్ సత్తా బాధ్యునిగా, జయప్రకాష్ నారాయణను కరీంనగర్ పలు మార్లు రప్పించి, చిత్తశుద్ధితో పని చేశారు. సమాజంలోని అవినీతి అక్రమాలపై అలుపెరుగని, అవిశ్రాం త పోరాటం చేసి, ఆశయ సాధనకు కృషి చేసిన పోరాట యోధుడు, నరెడ్ల చివరికి కరోనా మహమ్మారి తోనూ పోరాటం చేసి, ఓటమి పాలై, పోరాట యోధుని గానే 2021 ఫిబ్రవరి 15న తనువు చాలించారు. ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తి దాయకం అయిందనేది వాస్తవం.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారు. ఆయన జయంతిని పండుగలా జరుపు కొంటారు. గిరిజ నులకు చైతన్యం కలిగించి, వారికి దశ – దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని పేర్కొంటారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపం చానికి చాటేలా అహింసా సిద్ధాం తానికి పునాదులు వేసి, సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గ దర్శకురాలిగా, గురువుగా స్వీకరిం చి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు. సేవా లాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజా రాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండే వారు. రాజుల కాలం నుం చి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజా రా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితుల లో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవత రించారని చెపుతారు. సాతీ భవానీ (సప్త మాతృకల)’ పూజా విధానా లు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడచుకుంది. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. సేవాలాల్ శివ పూజారి. ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు. తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేయడం తీజ్ ఉత్సవ సాంప్రదాయం. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు 10 కోట్లకు పైగా బంజారా లకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో ‘పెరిఫర్’ ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం, ధూమ పానం శాపమని హితవు పలికాడు. ఆ రోజుల్లో నే బంజారాల పరువు ప్రతిష్టల గురించి ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేశాడు. సంత్ సేవాలాల్ మహరాజ్ మహి మలు అద్భుతమైనవిగా చెప్పు కుంటారు. మహిమల గురించి అనేక కథనాలు ఉన్నాయి. వాటిలో పురుషున్ని స్త్రీగా మార్చడం, ఒక ముంత బియ్యంతో 10,000 మందికి భోజనాలు పెట్టడం, చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం, విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీర్యం చేయడం. ఉధృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తండా ప్రజలను, ఆవులను దాటించడం లాంటి మహిమలను ప్రదర్శించారని చెపుతారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్య సాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా స్పష్టం అవుతున్నది. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ సైన్యంలో బంజారాలు వీరోచితంగా పోరాడి నట్లు చరిత్ర చెపుతున్నది. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నా రని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని, నవాబు లు వారి ధైర్యసాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చా రని గ్రంథస్థం అయిఉంది.

## అప్రమత్తతమే సైబర్ నేరాల అదుపు






**ప్రతిఘటన, చాంద్రాయణగుట్ట రిపోర్టర్ శైలేష్ కుమార్**

అప్రమత్తతతోనే సైబర్ నేరాల నివారణ సాధ్యమని, మొబైల్ ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని నగర అదనపు (క్రైమ్స్) పోలీస్ కమిషనర్ ఎం. శ్రీని వాసులు అన్నారు. ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. నాగేంద్ర ప్రసాద్ వర్మ ఆధ్వర్యంలో రాజన్నబావి ప్రాంతంలోని రెడ్డిజన సంఘం ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. ఫోన్లలో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను వచ్చిన వెంటనే నమ్మకుండా ఒకటికి రెండు సార్లు పరిశీలించాలన్నారు. కమిషనర్ సిపీ సజ్జనర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి మంగళ, శనివారాల్లో ఈనేరాలపై కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వి.అరవింద్ బాబు, ఛత్రినాక, చార్మినార్ డివిజన్ల ఏసీపీలు సీహె చ్.చంద్రశేఖర్, చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్లు కె.ఎన్.ప్ర సాద్ వర్మ, పి. మహేష్ గౌడ్, శ్రీను, డీఐలు గోపాల్ రావు, చంద్రశేఖర్, ఆలయాల ప్రతినిధులు లెనిన్ బాబు, అరవింద్ కుమార్ గౌడ్, పీస్ కమిటీ సభ్యులు శర్మ, పాల్గొన్నారు..

## శాస్త్రోక్తంగా శివ ఆభిషేక పూజలు

**ప్రతి ఘటన, నాగర్ కర్నూల్**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో గల రామలింగేశ్వర స్వామి పరమశివునికి భక్తులు విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. పరమశివుడు అభిషేక ప్రియుడిని, భక్తితో ఏ ద్రవ్యం తో అభిషేకం చేసిన అట్టి దానికి విశేషఫలితం ప్రాప్తిస్తుందని అన్నారు. భక్తులు తెల్లవారుజాము నుండి విడుతలవారీగా అభిషేకాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షకు ఉచితంగా పండ్లు ఫలహారాలు పంపిణీ



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

మహేశ్వరం శ్రీ శివ గంగ శ్రీ రాజరాజేశ్వరి స్వామి పునః ప్రతిష్టాపన చేసిన కీర్తి శేషులు తురై శంకర్ (హెడ్ మాస్టర్) వారి కుమారుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ మహా శివరాత్రి సందర్భంగా శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఒక్క పొద్దు ఉన్నవారికి సుమారు 300 వందల మందికి పైగా పండ్లు ఫలహారాలు అందించడం జరిగింది. గత 23 సంవత్సరాల నుండి ఈ పండ్ల పంపిణీ కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తురై బాలమణి, ఏకలవ్య, కర్ణ, అర్జున్, లలితమోహన్, కస్తూరి, మురళీ, చవాన్ లక్ష్మీకాంత్, మనోజ్,చవాన్ అరుణ, టీ రాజు కరీంనగర్, విశ్వనాథ్ రవీందర్ ఐపీఎస్, రతన్, నెహ్రూ, దివాన్,ఓంప్రకాష్, సిరిగిరి ఆశిష్, తురై పాండు, టి శివ, విశ్వనాథ్, శశికాంత్,వారి బ్రదర్స్,అలిజాపూర్ సురేందర్, నగరి సూర్యప్రకాష్,నగరి రాజేందర్, విశ్వనాథ్ మహేశ్వరి,విజయ్ కుమార్, గడ్డి నవత బాలాజీ మరియు కత్రికుటుంబ సభ్యులు తెలంగాణ ఎస్ ఎస్ కె సేవా సమాజ్ వారు పాల్గొన్నారు

## ఓట్లు వేయలేదంటూ దాడి





**ప్రతిఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్**

భువనగిరి 1వ వార్డులో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి వలబోజు స్వరూపరాణి ఓటమి తట్టుకోలేక పద్మశాలి కులస్తుల ఇళ్లపై బీరు సీసాలతో దాడులకు పాల్పడుతున్నారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి ఇళ్లపై సీసాలు విసిరి, బూతులు తిడుతూ హల్చల్ చేశారన్నారు. పంపిణీ చేసిన చీరలు, హాట్ బాక్సను రోడ్డుపై వేసి నిరసన తెలుపుతూ స్టేషన్ కు ర్యాలీగా వెళ్లారు. వారితో తమకు ప్రాణభయం ఉందని ఫిర్యాదు చేశారు.

## నేడు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

### ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా రిపోర్టర్ జంగిటి రవీందర్**

భువనగిరి మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సోమవారం ఉదయం 11.00 గంటలకు భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆదివారం ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి వాతావరణంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, కౌన్సిలర్ల కు ప్రమాణ స్వీకారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తప్ప కుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామలింగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మహేశ్వరం శ్రీ గంగ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి వారి దేవస్థానంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు నిర్వహించారు. భక్తులు తండోపతం డాలుగా విచ్చేసి శివలింగాన్ని దర్శించుకున్నారు . ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కమిటీ సభ్యులు, మహేశ్వరం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్, పోలీస్ సిబ్బంది భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. పవిత్ర మహాశిరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. కుమారుడు కౌశిక్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ హృదయపూర్వక మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ పరమ శివుని కటాక్షంతో ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నానని అన్నారు, ఈ పవిత్ర దినాన్ని భక్తి,నియమ నిష్టలతో జరుపుకొని శివుని ఆశీస్సులు పొందాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆలయ మాజీ చైర్మన్ సుధీర్ గౌడ్, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య ముదిరాజ్, రాజు నాయక్, కాడమౌని ప్రభాకర్ ముదిరాజ్,
బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌ది నోరా? మోరా?: ఆర్ఎస్పీ

**ప్రతిఘటన, హైదరాబాద్**

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ది నోరా..మోరా అని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడిందని ఆరోపించారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 4 మున్సిపాలిటీలు వచ్చాయని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 30 శాతానికి పైగా ఓట్లు వచ్చాయన్నారు. మున్సిపల్ ఎన్నికలను వారం రోజుల్లోనే ముగించారని ఆరోపించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఎవరు ఉల్లఘించినా ఎన్నికల కమీషన్ నోటీసులు ఇవ్వాలని అయినా ఇవ్వలేదన్నారు. అభ్యర్థులను ఎంపిక చేసుకునే సమయం కూడా లేదన్నారు. ఎన్నికల రోజు సంగారెడ్డిలో జగ్గారెడ్డి,నిజామాబాద్ లో ఎంపీ ధర్మపురి అరవింద్ పోలీసులను బూతులు తిట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ పై మళ్లీ లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. సీఎం డబ్బులు మూటలు పంపినా కాంగ్రెస్



51 శాతం వార్డులు గెలిచిందన్నారు.

**కొన్ని చోట్ల కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కు**

36 మున్సిపాలిటీలు హంగ్ లో ఉన్నాయని, మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలవాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ కు మెజారిటీ వచ్చిందని, వాళ్ళు క్యాంపులో ఉంటే ఫోన్ ట్యాపింగ్ ద్వారా కనుక్కుని పోలీసులను పంపారని కొన్ని చోట్ల మఫ్టీ పోలీసులను క్యాంపులకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏమైనా బనానా? రిపబ్లిక్ నా? అని ప్రశ్నించారు. చేర్యాలలో భార్య బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తే భర్తను సస్పెండ్ చేశారని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రుల కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారని, వారిని ఏమైనా బిఆర్ఎస్ హయాంలో సస్పెండ్ చేశారా లని నిలదీశారు. కొన్ని చోట్ల కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కు అయ్యాయన్నారు. ఢిల్లీ బాబుల చేతుల నుంచి తెలంగాణను రక్షించుకోవాలని కోరారు. రాత్రికి రాత్రే ఎక్స్ అఫిషియో ఓట్లు యాడ్ చేసుకుంటున్నారని ఆరోపించారు. విప్ జారీ చేస్తే పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. కేసీఆర్ ఇంటికి ఎన్ని సార్లు నోటీసులు అంటించినా బీఆర్ఎస్ పార్టీని ఏం చేయలేరని స్పష్టం చేశారు. చైర్మన్,మేయర్ ఎన్నికలను పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీ ఆర్ ఎస్ నేత పల్లె రవికుమార్ ,కసందీప్ పాల్గొన్నారు.

# దోపిడీని అరికట్టడానికే సీపీఐకి మద్దతు ఇస్తామన్నాం

**బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో సింగరేణికి నష్టం**

**కొత్తగూడెం మేయర్ పదవిని పంచుకోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు**

**దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయో తెలియదు..**

**హంగ్ ఏర్పడిన స్థానాల్లో కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతుంది**

**కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**

**ప్రతిఘటన, హైదరాబాద్**


సింగరేణిలో కాంగ్రెస్ దోపిడీని అరికట్టడానికి కొత్తగూడెం కార్పొరేషన్ లో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో జరుగుతున్న దోపిడీని అడ్డుకోవడమే తమ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి సింగరేణిని నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. సీపీఐ, కాంగ్రెస్ లు ఇప్పటికే పొత్తులో ఉన్నాయని కొత్తగూడెం మేయర్ పదవిని పంచుకోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదన్నారు. అయితే, ఏఐటీయూసీ వంటి సీపీఐకి అనుబంధ సంస్థ అలయన్స్ ను



ఎందుకు అంగీకరించిందో తెలియదన్నారు. దాని వెనుక ఏ ఒత్తిళ్లు పని చేశాయోనని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎవరు కలిసి వచ్చినా, రాకపోయినా సింగరేణి సంస్థ ప్రయోజనాలు, హక్కుల కోసం గతంలో ఎలా పోరాడామో భవిష్యత్తులోనూ అలాగే పోరాడుతామని ఆయనస్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 34 చోట్ల హంగ్ ఏర్పడితే ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతూ కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగాలి

### మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

మహేశ్వరం పట్టణంలో శ్రీ శివగంగా శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ మహాశివుడిని దర్శించుకున్నారు. రాజరాజేశ్వరుడికి అభిషేకాలు చేసి పూజక్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది యువతకు మంచి ఉద్యోగాలు రావాలని కోరుకున్నారు. రాజకీయాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు పెరగాలని బోళా శంకరుడిని వేడుకున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎల్. మురళీకృష్ణ , దేవస్థానం చైర్మన్ అల్లే కుమార్, డైరెక్టర్స్ ఒగ్గు శంకర్, గద్దగూటి నరేష్, మోదిని రాకేష్, ఏపూరి సాయిలు, పోతర్ల తిరుపతయ్య, పెయ్యల సువర్ణ, కన్నగట్ల శ్రీశైలం, వీరేశం పంతులు, నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జానకిరామ్ , శ్రీనివాస్ రెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కూన యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఘటన తెలుగు దిన పత్రిక
సోమవారం 16 ఫిబ్రవరి 2026

## కారు టాప్‌గేర్..

# ఎనిమిది మున్సిపాలిటీల్లో దూసుకెళ్లిన బీఆర్ఎస్

**అధికార పార్టీ కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చిన గులాబీ**
**రెండు నుంచి మూడు మున్సిపాలిటీలకే పరిమితమైన బీజేపీ**
**మంచిర్యాల కార్పొరేషన్‌లోనూ రెండో లార్జెస్ట్ పార్టీ గులాబీ**
**అధికార పార్టీ తర్వాత అత్యధిక ఓట్లు కారుకే..**




**మంచిర్యాల** : మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు టాప్‌గేర్‌లో దూసుకుపోయింది. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరేయడంతోపాటు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఖానాపూర్, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజార్టీ సాధించింది. హంగ్ ఉన్నప్పటికీ ఈ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం సుస్పష్టమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది మున్సిపాలిటీల్లో ఐదు చోట్ల బీఆర్ఎస్‌కు తిరుగులేకుండా పోయింది. ఈ ఐదు మున్సిపాలిటీలతోపాటు మ రో మూడు మున్సిపాలిటీల్లోనూ బీఆర్ఎస్ అధికార కాం గ్రెస్‌కు గట్టిపోటీ ఇచ్చింది. మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో పరిశీలిస్తే.. మొత్తంగా ఎనిమిది ము న్సిపాలిటీల్లో గులాబీ డామినేషన్ కండ్లకు కడుతున్నది. ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ అధికార పార్టీకి దీటుగా జనం బీఆర్ఎస్‌ను ఆదరించారు. దీంతో ఉమ్మడి జిల్లా జనం గుండెల్లో కేసీఆర్ పార్టీ చెరగని ముద్ర వేసింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 30 వేల ఓట్లు సా ధించి సెకండ్ లార్జెస్ట్ పార్టీగా నిలిచి సత్తా చాటింది. ఆదిలాబాద్, భైంసా, నిర్మల్ మూడు మున్సిపాలిటీల్లో మాత్ర మే బీజేపీ ఎక్కువ ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇవి కూడా బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉండడం గమనార్హం. ఈ ఎన్నికల్లో పడిన ఓట్ల గణాంకాలను నిశీతంగా పరిశీలిస్తే.. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి అధికార కాంగ్రెస్ పార్టీతో దాదాపు సమానమైన ఆదరణ ఉన్నట్లు అవగతమైపోతున్నది. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టమైపోతున్నది.

**మూడు మున్సిపాలిటీల్లో హస్తం కంటే ఎక్కువ**

ఉమ్మడి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ కంటే అత్యధిక ఓట్లు సాధించింది. బెల్లంపల్లిలో కాంగ్రెస్‌కు 10,724 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్‌కు 10,777 ఓట్లు.. కాగజ్‌నగర్‌లో కాంగ్రెస్‌కు 8,066 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్‌కు 11,806 ఓట్లు.. క్యాతన్‌పల్లిలో కాంగ్రెస్‌కు 8044 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్, సీపీఐ బలపరిచిన అభ్యర్థులకు 11,866 ఓట్లు వచ్చాయి. మరో రెండు చోట్ల హస్తం పార్టీకి బలమైన పోటీ ఇచ్చింది. ఆసిఫాబాద్, ఖానాపూర్‌లో అధికార పార్టీకి ఏ మాత్రం తగ్గకుండా సీట్లు సాధించిన కారు పార్టీ లక్షెట్టిపేట, చెన్నూర్ మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఇచ్చింది.

**జిల్లాలవారీగా..**

జిల్లాలవారీగా చూసుకుంటే.. ఆసిఫాబాద్ జిల్లాలోని రెం డు మున్సిపాలిటీల్లో అధికార పార్టీని తోసిరాసి బీఆర్ఎస్ ముందంజలో నిలిచింది. ఇక్కడ కాంగ్రెస్‌కు 11,525 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్ పార్టీకి 15,226 ఓట్లు వచ్చాయి. బీజేపీ 8,636 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమైంది. మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్‌కు దీటుగా బీఆర్ఎస్‌కు ఓ ట్లు పడ్డాయి. ఈ జిల్లాలో 83,892 ఓట్లు కాంగ్రెస్‌కు రా గా, బీఆర్ఎస్‌కు 55,679 ఓట్లు వచ్చాయి. 32 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. నిర్మల్ జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న భైంసా, నిర్మల్ మున్సిపాలిటీల్లో రెండో స్థానానికి పరిమితమైంది. భైంసాలో ఎంఐఎం, నిర్మల్‌లో కాంగ్రెస్ తొలిస్థానాల్లో ని లిచాయి. ఆదిలాబాద్ జిల్లాలోనూ బీజేపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ మూడు ప్రధాన పార్టీలకు దాదా పు సమానమైన ఓట్లు వచ్చాయి. బీజేపీకి 28,447 ఓట్లు వస్తే కాంగ్రెస్‌కు 25,487, బీఆర్ఎస్‌కు 18,103 ఓట్లు వచ్చాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లాలోని పది మున్సిపాలిటీల్లో ఐదు చోట్ల బీఆర్ఎస్, రెండు చోట్ల కాంగ్రెస్, రెండు చోట్ల బీజేపీ, ఒక మున్సిపాలిటీలో ఎంఐఎం స్పష్టమైన ఆధిక్యంతో ఉన్నాయి. బీఆర్ఎస్ దాదాపు ఐదు మున్సిపాలిటీల్లో ఎక్కువ స్థానాలు సాధించడం గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది.

## వీణవంకలో కన్నుల పండువగా శివరాత్రి వేడుకలు..

# పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

**వీణవంక** : వీణవంక మండల కేంద్రంలోని అతిపురాతన శివాలయంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, వలాపూర్, బేతిగల్, చల్లూరు, ఎలుబాక, మామిడాలపల్లి, రెడ్డిపల్లి, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన అతిపురాతన శివాలయంలో ఆలయకమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రముఖ వేదపండితులు గూడ జగదీశ్వరశర్మ మంత్రాల మధ్య ఉదయం నుండి రాత్రి వరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు



చెల్లించుకున్నారు. సుమారు 500 జంటలు మహారుద్రాభిషేకంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి లింగోద్భవం సమయంలో భక్తులు మారేడుదళాలను శివలింగంపై పెట్టి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు సిరిసాన్విక, సాయిదీక్షితల నృత్యప్రదర్శన అందరినీ అలరించాయి. శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో ఆయా చోట్ల సర్పంచ్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పంతం నెగ్గించుకున్న సీపీఐ తలొగ్గిన కాంగ్రెస్

కొత్తగూడెం కార్పొరేషన్‌కు సంబంధించి ఎట్టకేలకు సీపీఐ పంతం నెగ్గించుకుంది. మేయర్ పదవి తనకే ఇవ్వాలన్న సీపీఐ డిమాండ్‌కు కాంగ్రెస్ తలొగ్గింది. సీపీఐకి బీఆర్ఎస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇవ్వడాన్ని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్‌ను సీపీఐ దారిలోకి తెచ్చుకుంది. దీంతో సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా వెంకటరెడ్డి కాంగ్రెస్ నేతలు, సీఎంతో జరిపిన చర్చలు శనివారం రాత్రి కొలిక్కి వచ్చాయి. మేయర్ పీఠాన్ని సీపీఐ పార్టీకి ఇవ్వడానికి అంగీకరించిన కాంగ్రెస్.. ఒక మెలిక పెట్టింది. మొదటి రెండున్నర సంవత్సరాలు సీపీఐకి, తర్వాత రెండున్నర సంవత్సరాలు కాంగ్రెస్‌కు మేయర్ పదవి ఇవ్వడానికి సీపీఐ అంగీకరించింది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. సీపీఐ నేత పల్లా వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారంపై చర్చలు జరిపారు. సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు రావడంతో మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి అవసరమైన 31 స్థానాల మ్యాజిక్ ఫిగర్‌ను ఇరు పార్టీలు చేరుకోలేకపోయాయి. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు హంగ్ ఏర్పడింది. సీపీఐకి బీఆర్ఎస్ బేషరతు మద్దతు ప్రకటించడంతో అప్రమత్తమైన కాంగ్రెస్.. సీపీఐని మచ్చిక చేసుకొని మిత్రపక్షాన్ని కాపాడుకునేందుకు మేయర్ పదవిని ఇచ్చేందుకు అంగీకరించింది. అలాగే, డిప్యూటీ మేయర్ పదవిని కూడా మొదటి రెండున్నరేళ్లు కాంగ్రెస్, తదుపరి రెండున్నరేళ్లు సీపీఐ తీసుకునేలా అంగీకారం కుదిరింది. అయితే, ఈ విషయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన పంతం నెగ్గించుకున్నారు.




ఇక ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్మన్ పదవుల కోసం కాంగ్రెస్‌లో పోరు ప్రారంభమైంది. పాత, కొత్త కాంగ్రెస్ నేతలు ఈ పదవుల కోసం పట్టుబట్టడంతో పలు మున్సిపాలిటీల్లో చైర్మన్ అభ్యర్థులు ఇంకా ఖరారు కాని పరిస్థితి నెలకొంది. సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో అక్కడ చైర్‌పర్సన్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. పదవి ఆశిస్తున్న ముగ్గురు మహిళలు తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జనరల్ మహిళకు అవకాశం వచ్చినందున తమ సామాజిక వర్గాలకు ఈ చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి విన్నవించడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ముగ్గురు మహిళా నేతలు చైర్‌పర్సన్ పదవికి తమ ప్రత్యేక అర్హతలు, సామాజిక వర్గాల అండదండలు వంటి వాటిని ప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుండడం విశేషం. ఈ మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ తరఫున ఎన్నికైన తోట సుజలారాణి, బొంతు సుమలత, రెహమున్నీసా బేగం మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొంది. జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఒక్కొక్క పేరు చెప్పే అవకాశం ఉంది. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మదిలో మరో అభ్యర్థి పేరు ఉందన్న ప్రచారం ఆసక్తి కలిగిస్తోంది. వీరందరినీ పార్టీ ఎలా సమన్వయ పరుస్తుందోనన్న అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

చైర్మన్ల ఎన్నిక..

ఈ నెల 16న మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నిక ఉండడంతో ఈ నెల 15లోపు చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపికను పార్టీ పూర్తి చేస్తుందన్న అభిప్రాయం ఆశావహుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులతో ప్రత్యేక క్యాంపులను ఆ పార్టీ నిర్వహిస్తోంది. క్యాంపులకు హాజరైన ఆశావహులు సైతం పార్టీ ముఖ్య నేతల ఆశీస్సుల కోసం చివరి నిమిషం వరకు ప్రయత్నిస్తుండడం విశేషం. ఇక ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీలోనూ భారీ పోటీ నెలకొంది. నలుగురు మహిళలు చైర్‌పర్సన్ అభ్యర్థులుగా ప్రచారం కావడంతో ఈ పదవి ఎవరిని వరిస్తుందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.


పాత, కొత్త కాంగ్రెస్ నేతల మధ్య ఈ పదవి దోబూచులాడే పరిస్థితి ఉందని, కచ్చితంగా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే, చైర్‌పర్సన్‌గా తనకే అవకాశమిస్తామంటేనే పోటీ చేశామంటూ మరో మహిళా అభ్యర్థికి చెందిన నేతలు పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మున్సిపాలిటీలో పార్టీ విధేయులకు, విద్యావంతులకు మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇక, కల్లూరు మున్సిపాలిటీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీ నుంచి ముగ్గురు అభ్యర్థులు చైర్మన్ పదవికి కాంగ్రెస్ నుంచి అర్హత సాధించారు. అయితే, వీరిలో పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందన్న అంశం ఆసక్తి కలిగిస్తోంది. ఎస్టీ జనరల్ స్థానమైన కల్లూరు మున్సిపల్ చైర్మన్ పదవివి మహిళకు ఇవ్వాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరు మహిళలు గెలవడంతో ఇద్దరూ పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎస్టీ జనరల్‌కు అవకాశమిస్తే మోహన్‌నాయక్‌కు అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కాగా కాంగ్రెస్ నుంచి విజయం సాధించిన కాపా చంద్రకళ పేరును పార్టీ దాదాపుగా ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పదవి ఆశించి పోటీ చేసి విజయం సాధించిన కీలక నేత తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇక, జనరల్ మహిళకు రిజర్వు అయిన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఉపముఖ్యమంత్రి భట్టికి అత్యంత సన్నిహితుడైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి లక్ష్మీ తులసి పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఆశిస్తున్న వారిలో శేషమ్మ, అనిత, కృష్ణకుమారి, సునీత ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇల్లెందులో బీసీలకు కేటాయించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురు మహిళలు పోటీపడుతున్నారు. ఈ పదవి ఆశిస్తున్న ఒక మహిళా విజేత ఇప్పటికే కాంగ్రెస్ విజేతలతో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. క్యాంపులో ఉన్న ఒకరిద్దరు మహిళా విజేతలు సైతం పదవి కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఆదిలాబాద్ జడ్జి



**జూలూరుపాడు** : మహాశివరాత్రి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ప్రసిద్ధ స్వయంభూ క్షేత్రమైన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారిని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కాళ్లూరు ప్రభాకర్ రావు  కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.ఎల్. వెంకట్రావు, ప్రధాన పౌరోహితులు తెలికిచర్ల మధు కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో జడ్జి ప్రభాకర్ రావు ప్రత్యేక అభిషేకాలు, గోత్రనామార్చనలు తదితర విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని శైవ క్షేత్రాలు, ఇతర దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కాకర్ల గ్రామం సమీపాన పాలగుట్టపై స్వయంభూగా వెలసిన రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.

## ఎక్స్‌అఫీషియో కోసం అక్రమంగా ఓటు నమోదు చేయించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ.. ఆధారాలు బయటపెట్టిన కోనేరు కోనప్ప




కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు తెరలేపింది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తనకు ఓటు లేకున్నా ఎక్స్‌అఫీషియో కోసం కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విఠల్ అక్రమంగా తప్పుడు ఓటు నమోదు చేయించుకున్నారు. దీనికి సంబంధించి ఆధారాలను సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బయటపెట్టారు. ఈ 16న జరిగే ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నాడని.. దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కోనేరు కోనప్ప ఆరోపించారు. ఎక్స్‌అఫీషియో ఓటు వేసేందుకు ఎమ్మెల్సీ దండే విఠల్ చేత తప్పుడు మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు నమోదు చేయించిందని తెలిపారు. దండే విఠల్‌కు ఎక్స్‌అఫీషియో ఓటు వేసేందుకు అర్హత లేదని పేర్కొన్నారు. దీనిపై తక్షణమే దర్యాప్తు జరిపి, విఠల్ ఓటును తొలగించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులకు కోనేరు కోనప్ప ఫిర్యాదు చేశారు. విఠల్‌ను ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా కొనసాగించకూడదని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు మొండిచేయి..

**ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పరాజయం**
**పదకొండు స్థానాలకే పరిమితం**
**టికెట్ల పంపిణీలో వర్గపోరు**



**ఆదిలాబాద్** : ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ కేవలం పదకొండు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. పలు వార్డుల్లో హస్తం పార్టీ మూడో స్థానానికి పరిమితమైంది. టికెట్ల పంపిణీ నుంచి ఆ పార్టీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యా. గతంలో ఇతర పార్టీల నుంచి హస్తం పార్టీలో చేరిన సిట్టింగ్ కౌన్సిలర్లు తమకు టికెట్ వస్తుందని ఆశతో ఉండగా.. గ్రూపు రాజకీయాలతో ఆశావహులకు టికెట్లు దక్కలేదు. దీంతో పలు వార్డుల్లో వారి రెబల్స్‌గా పోటీ చేశారు. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో టికెట్లను ఫైనల్ చేయగా, కొందరు నాయకులు ఆయనను పక్కదారి పట్టించి తమ వారికి టికెట్లు ఇప్పించారనే చర్చ జరిగింది. టికెట్‌లు ఆశించిన రాని వారు నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో విస్తృతంగా ప్రచా రం నిర్వహించిన ప్రజలు తిరస్కరించారు.

**నిరాశలో నాయకులు**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తక్కువ సీట్లు దక్కడంతో పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. చైర్మ న్ సీటుపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులు ఫలితాలకు ముందుగానే తమ అభ్యర్థులతో వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలించారు. తీరా 11 సీట్లు రావడంతో ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పలు వార్డుల్లో సిట్టింగ్ కౌన్సిలర్లుకౌన్సిలర్లు ఓడిపోయారు. దీంతో క్యాడర్‌లో తీవ్ర ని రుత్సాహం నెలకొన్నది. తాము విజయం పక్కగా గెలుస్తా మనుకున్న వార్డుల్లో ప్రజలు ఆదరించక పోవడంతో నాయకులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.

## మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా.. పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్



గ్రావసఋఝుఝ్ఖశ్రీశ్రీఎ । పెద్దపల్లి, ఫిబ్రవరి15: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శివాలయాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎస్ఈ వీ గంగాధర్ తెలిపారు. జిల్లాలోని పలు శివాలయాలకు అందుతున్న విద్యుత్ సరఫరాను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు విద్యుత్ ఇబ్బంద పడకూడదని, అంతరాయం లేకుండా విద్యుత సరఫరా చేసేందుకు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ముందస్తుగా లోడ్ అంచనాకు అనుగుణంగా ట్రాన్స్‌పార్మర్ల సామర్థ్యం పెంచామని, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కొమ్మలను కట్ చేశామని, లైన్లు తగలకుండా స్పేసర్స్ పెట్టామన్నారు. 24 గంటలు పర్యవేక్షణ చేసేలా అదనపు సిబ్బందిని నియమించామని తెలిపారు.

## బిజినెస్

### పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. 593 కిమీ రేంజ్!




టాటా మోటార్స్ ఫిబ్రవరి 20న.. భారతదేశంలో పంచ్ ఫేస్‌లిఫ్టెడ్ ఎలక్ట్రిక్ కారును పరిచయం చేయనుంది. అయితే ఈ కారు లాంచ్ కావడానికి ముందే.. టెస్టింగ్ సమయంలో కనిపించింది. ఇది ఎంత రేంజ్ ఇస్తుందనే విషయం కూడా లీక్ అయింది. ఈ కథనంలో ఆ వివరాలు చూసేద్దాం. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ ఒక ఫుల్ ఛార్జ్‌పై 593.6కిమీ దూరం ప్రయాణిస్తుందని సమాచారం. దీన్నిబట్టి చూస్తే.. కారు చిన్నదే అయినా.. మంచి పర్ఫామెన్స్ ఇస్తుందని తెలుస్తోంది. దీని ధరలను కంపెనీ లాంచ్ సమయంలో వెల్లడించనుంది. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ 25 కిలోవాట్, 35 కిలోవాట్ అనే రెండు బ్యాటరీ ప్యాక్‌లను పొందుతుంది. చిన్న బ్యాటరీ 82 హార్స్ పవర్, 114 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తే.. పెద్ద బ్యాటరీ 122 హార్స్ పవర్, 190 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. ఇది 45 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలో కూడా లభించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. బంపర్ క్లీనర్ లేఅవుట్‌తో రీడిజైన్ చేయబడి ఉండటం చూడవచ్చు. వై షేప్ ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్లు ఉన్నాయి. ఛార్జింగ్ స్లాట్ అదే విధంగా ఉంటుంది. ఎయిర్ డ్యామ్ & స్కిడ్ ప్లేట్ కూడా కొంత అప్డేట్ అయ్యాయి. వెనుక వైపు.. ఫుల్ ఎల్ఈడీ లైట్ బార్ కనిపిస్తుంది.

### పిరమల్ ప్లాంట్‌పై అమెరికా అభ్యంతరాలు

**న్యూఢిల్లీ :** పిరమల్ ఫార్మాకు తెలంగాణలో ఉన్న ప్లాంట్‌పై అమెరికా నియంత్రణ మండలి పలు అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఈ నెల 9 నుంచి 13 వరకు హైదరాబాద్‌కు సమీపంలోని సంగారెడ్డి వద్ద ఉన్న ప్లాంట్లో తనిఖీలు చేసిన యూఎస్ హెల్త్ రెగ్యులేటరీ నాలుగు అభ్యంతరాలతో కూడిన ఫామ్ 483ని జారీ చేసినట్టు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది.

## దేశంలోనే టాప్ 5 టోల్ ప్లాజాలు..

# అత్యధిక వసూళ్లు

భారతదేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై గత ఐదేళ్లలో (2020-21 నుంచి 2024-25 వరకు) సుమారు రూ. 2.27 లక్షల కోట్ల టోల్ వసూళ్లు నమోదయ్యాయి. ఈ వివరాలను కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. అయితే టాప్ టోల్ ప్లాజాల వివరాలు 2019-20 నుంచి 2023-24 వరకే అందుబాటులో ఉన్నాయి. ఇందులో టాప్ 5 టోల్ ప్లాజాల గురించి తెలుసుకుందాం. ఎన్‌హెచ్-48పై వడోదరభరూచ్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఐదేళ్లలో రూ. 2,043.81 కోట్లు వసూలు చేసింది. పారిశ్రామిక కారిడార్‌గా పేరుగాంచిన ఈ మార్గంలో భారీ వాణిజ్య వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం ప్రధాన కారణం.1

ఎన్‌హెచ్-48పై వడోదరభరూచ్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఐదేళ్లలో రూ. 2,043.81 కోట్లు వసూలు చేసింది. పారిశ్రామిక కారిడార్‌గా పేరుగాంచిన ఈ మార్గంలో భారీ వాణిజ్య వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం ప్రధాన కారణం.

ఎన్‌హెచ్-48లో గుర్గావ్‌జైపూర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,884.46 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో నిలిచింది. ఢిల్లీ-జైపూర్ రహదారిపై ప్రయాణికులు, పర్యాటకులు, సరుకు రవాణా వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది.2

ఎన్‌హెచ్-48లో గుర్గావ్‌జైపూర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,884.46 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో నిలిచింది. ఢిల్లీ-జైపూర్ రహదారిపై ప్రయాణికులు, పర్యాటకులు,




సరుకు రవాణా వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది.

ఎన్‌హెచ్-16లో ధంకునిఖరగ్‌పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,538.91 కోట్లు వసూలు చేసి మూడో స్థానంలో నిలిచింది. 3ఎన్‌హెచ్-16లో ధంకునిఖరగ్‌పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,538.91 కోట్లు వసూలు చేసి మూడో స్థానంలో నిలిచింది.

ఎన్‌హెచ్-19లో ఇటావాకాన్పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,480.75 కోట్లతో నాల్గవ స్థానంలో ఉంది.4

ఎన్‌హెచ్-19లో ఇటావాకాన్పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,480.75 కోట్లతో నాల్గవ స్థానంలో ఉంది.

ఎన్‌హెచ్-44పై పానిపట్‌జలంధర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,314.37 కోట్లు వసూలు చేసి ఐదో స్థానంలో నిలిచింది.5

ఎన్‌హెచ్-44పై పానిపట్‌జలంధర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,314.37 కోట్లు వసూలు చేసి ఐదో స్థానంలో నిలిచింది.

# దేశంలో తొలి రోడ్డు - రైలు సొరంగం

అస్సాంలో గోహ్‌పూర్ నుంచి నుమాలీగఢ్ వరకు నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ విలువ ఏకంగా రూ. 18,662 కోట్లు. ఇందులో భాగంగా బ్రహ్మపుత్ర నది కింద దేశంలో తొలి రోడ్డు - రైలు సొరంగం నిర్మించనున్నారు. ఇది కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా.. ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుంది. ప్రస్తుతం.. చీఎ715లోని నుమాలిఘర్ & చీఎ-15లోని గోహ్‌పూర్ మధ్య దూరం 240 కి.మీ. ఇది చీఎ-52లోని సిల్‌ఘాట్ సమీపంలోని కాలియాభంభోరా మీదుగా వెళుతుంది. ఈ ప్రయాణం నుమాలీగఢ్, కాజిరంగ నేషనల్ పార్క్, బిస్వనాథ్ టౌన్ వంటి ప్రాంతాల గుండా సాగుతుంది. కొత్త గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణంతో దూరం & ప్రయాణ సమయం చాలా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది. దీనిని ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్స్ట్రక్షన్ (ఇూజ) మోడల్ ద్వారా అభివృద్ధి చేయనున్నారు. బ్రహ్మపుత్ర నదికి కింద నిర్మించే ఈ రోడ్డు - రైలు టన్నెల్ ద్వారా.. అస్సాం మాత్రమే కాకుండా అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ & ఇతర ఈశాన్య రాష్ట్రాలకు కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. ఈ కారిడార్ 11 ఆర్థిక కేంద్రాలు, మూడు సామాజిక కేంద్రాలు, రెండు పర్యాటక కేంద్రాలు & ఎనిమిది లాజిస్టిక్ కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది. అంతే కాకుండా నాలుగు ప్రధాన రైల్వే స్టేషన్లు, రెండు విమానాశ్రయాలు, రెండు అంతర్గత జలమార్గాలతో కూడిన



మల్టీ మోడల్ కనెక్టివిటీని ఇది బలోపేతం చేస్తుంది. ఇది సరుకు రవాణా సామర్థ్యం పెంచడానికి మాత్రమే కాకుండా.. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.

# శివమెత్తిన భారత్

భారత్ ఐ పాకిస్థాన్ మ్యాచ్.. ఎంతో హైప్.. ఎంతో ఉత్కంఠ. క్రికెట్ ప్రపంచం దృష్టంతా అటే. ఎప్పుడు ప్రపంచకప్ జరిగినా ఇదే కథ. ఈసారి కూడా అంతే. కథకు అదే క్లైమాక్స్.. పాకిస్థాన్‌కు అదే వేదన. ఎప్పటిలాగే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమ్ఇండియా.. చిరకాల ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. మాటకు కట్టుబడి 'మ్యాచ్‌ను బహిష్కరించినా బాగుండు' అనుకుని ఉంటుంది పాకిస్థాన్. ఆడమని, ఆడతామని.. ఎంతో రచ్చ చేసిన ఆ దేశానికి ఇది ఘోర అవమానమే. ఇటు ఇషాన్ కిషన్.. అటు బౌలర్లు రెచ్చిపోయిన వేళ.. కనీస ప్రతిఘటన లేకుండా పాక్ దాసోహమంది.

ఇషాన్ భారత్ హీరో. పిచ్ బ్యాటింగ్‌కు అంత తేలికగా లేకున్నా, తన సహజశైలిలోనే విరుచుకుపడ్డ ఈ ఓపెనర్ ఓ మెరుపు ఇన్నింగ్స్‌తో.. పాక్ స్పిన్ వ్యూహాన్ని ఛేదించాడు. అతడి శ్రమను బౌలర్లు వృథా పోనివ్వలేదు. స్తో, స్పిన్‌తో పాక్ లైనప్‌ను మడత పెట్టేశారు. ఛేదనలో చాలా ముందే ఆ జట్టు పనైపోయింది. హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా.. టీ20 ప్రపంచకప్ సూపర్ 8కు దూసుకెళ్లింది.

**కొలంబో**

టీ20 ప్రపంచకప్‌లో టీమ్ఇండియా వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్-ఎ పోరులో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (77; 40 బంతుల్లో 10ఐ4, 3ఐ6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్ మొదట 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. సయిమ్ అయూబ్ (3/25), తారిఖ్ (1/24) కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. బుమ్రా (2/17), హార్దిక్ (2/16), అక్షర్ (2/29), వరుణ్ (2/17) ధాటికి 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (44; 34 బంతుల్లో 6ఐ4, 1ఐ6) టాప్ స్కోరర్.

చెతులెత్తేసిన పాక్: లక్ష్యం చిన్నదేమీ కాకపోయినా.. అసాధ్యమైంది కూడా కాదు. కానీ పాక్ ఏ దశలోనూ పోటీలో లేదు. ఛేదన మొదలైన పది నిమిషాల్లోనే ఆ జట్టు ఎదురీదాల్సిన పరిస్థితుల్లో నిలిచింది. పాక్ స్పిన్నర్ల హవా సాగిన పిచ్‌పై.. ఆ జట్టు టాప్ ఆర్డర్ వెన్ను విరిచారు భారత పేసర్లు. హార్దిక్ తొలి ఓవర్లోనే ఫర్హాన్‌ను ఔట్ చేస్తే.. బుమ్రా రెండో ఓవర్లో సయిమ్, సల్మాన్ ఆఘాలను వెనక్కి పంపాడు. 13/3తో పాక్ కష్టాల్లో కూరుకుపోయింది. ఆ తర్వాత స్పిన్నర్ల మాయ మొదలైంది. అయిదో ఓవర్లో బాబర్ అజామ్ (5)ను అక్షర్ ఔట్




చేయడంతో పాక్ 34/4కు పరిమితమైంది. ఆ దశలో ఉస్మాన్ ఖాన్, షాదాబ్ (14) నిలబడి, పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ఉస్మాన్ ధాటిగా బ్యాటింగ్ చేశాడు. 10 ఓవర్లకు పాక్ స్కోరు 71/4. కానీ అక్షర్ బౌలింగ్‌లో ఉస్మాన్‌ను ఇషాన్ స్టంపౌట్ చేయడంతో పాక్ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. తర్వాతి ఓవర్లోనే నవాజ్‌ను కుల్‌దీప్, ఆ తర్వాత షాదాబ్‌ను తిలక్ వర్మ ఔట్ చేయడంతో 78/7తో పాక్ ఓటమి ఖాయమైపోయింది. మిగతా ఆట లాంఛనమే.

ఒత్తిడి తెచ్చినా..: పరీక్షిస్తున్న పరిస్థితుల్లో అంతకుముందు టీమ్ఇండియా మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించింది. బంతి బాగా తిరుగుతున్న పిచ్‌పై పాక్ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. భారత బ్యాటర్లపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా టీమ్ఇండియా అంత స్కోరు చేయడానికి ప్రధాన కారణం ఇషాన్ ఇన్నింగ్స్. స్ట్రోక్‌ప్లేకు కష్టంగా ఉన్న పరిస్థితిల్లోనూ అతడు చెలరేగిపోయాడు. దూకుడు లోపించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిలక్ వర్మ (25; 24 బంతుల్లో 2ఐ4, 1ఐ6), కెప్టెన్ సూర్యకుమార్ (32; 29 బంతుల్లో 3ఐ4)ల ఇన్నింగ్స్ కూడా విలువైనవే. ఆఖర్లో దూబె (27; 17 బంతుల్లో 3ఐ4, 1ఐ6) బ్యాట్ ఝుళిపించాడు. మంచి టర్న్ లభిస్తుండడంతో పాక్.. రికార్డు స్థాయిలో ఆరుగురు స్పిన్నర్లను ఉపయోగించింది. టీ20 ప్రపంచకప్‌లో ఇంతకుముందు ఏ జట్టూ ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు.

ఇషాన్ ధనాధన్: మందకొడి పిచ్‌పై టీమ్ఇండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. స్పిన్‌తో బౌలింగ్ దాడిని ఆరంభించిన పాకిస్థాన్ సత్ఫలితాన్ని రాబట్టింది. అస్థిర ప్రదర్శనను కొనసాగిస్తూ.. ఓపెనర్ అభిషేక్ ఖాతా అయినా తెరవకుండానే నిష్క్రమించాడు. సల్మాన్ ఆఘా అతణ్ని ఔట్ చేశాడు. అభిషేక్ స్థానంలో వచ్చిన తిలక్‌ను బ్యాట్ ఝుళిపించకుండా పాక్ బౌలర్లు అడ్డుకోగలిగారు. కానీ సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ ఇషాన్ కిషన్‌ను ఆపలేకపోయారు. పరిస్థితులకు సంబంధం లేకుండా అతడు బ్యాట్ ఝుళిపించాడు. బంతి బాగా టర్నవుతున్నా అతడు తనవైన షాట్లు ఆడడానికి వెనుకాడలేదు. షహీన్ అఫ్రిది బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. ఆఘా ఓవర్లో ఫోర్, సయిమ్ ఓవర్లో ఫోర్, అబ్రార్ ఓవర్లో 6, 4తో విరుచుకుపడ్డాడు. అబ్రార్ మరో ఓవర్లో వరుసగా రెండు బంతులను బౌండరీ దాటించి అర్ధశతకం (27 బంతుల్లో) పూర్తి చేశాడు ఇషాన్. షాదాబ్‌నూ అతడు వదల్లేదు. అతడి బౌలింగ్‌లో వరుసగా 6, 4 దంచేశాడు. 8.3 ఓవర్లలో 88/2తో భారత్ తిరుగులేని స్థితిలో నిలిచింది. భారీ స్కోరు దిశగా పరుగులుపెట్టింది. కానీ సయిమ్ అయూబ్ బౌలింగ్‌లో ఓ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ఇషాన్ బౌల్డ్ కావడంతో ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. ఆ తర్వాత పరుగులు అంత తేలికగా రాలేదు. పాక్ స్పిన్నర్లు.. బ్యాటర్లకు స్వేచ్ఛనివ్వలేదు. పరిస్థితులను అర్థం చేసుకున్న సూర్యకుమార్, తిలక్ ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యారు. తిలక్ ఎక్కువగా ఇబ్బందిపడకపోయినా.. సాధికారికంగా కూడా కనపడలేదు. అయినా 14 ఓవర్లలో 125/2తో భారత్ బాగానే కనిపించింది. కానీ జోరందుకోవాల్సిన దశలో ఆ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సయిమ్.. వరుస బంతుల్లో తిలక్, హార్దిక్‌లను ఔట్ చేశాడు. సూర్య, దూబె విపరీతంగా బాదకపోయినా.. అయిదో వికెట్‌కు 33 పరుగులు జోడించడం ద్వారా జట్టు స్కోరు 170 దాటడంతో తమ వంతు పాత్ర పోషించారు. దూబె.. నవాజ్ బౌలింగ్‌లో ఫోర్, అబ్రార్ బౌలింగ్‌లో సిక్స్ బాదేశాడు. మిస్టరీ స్పిన్నర్ తారిఖ్ ఓవర్లోనూ ఓ ఫోర్ కొట్టాడు. అయితే ధాటిగా ఆడే ప్రయత్నంలో తారిఖ్ బౌలింగ్‌లో సూర్య ఔటయ్యాడు. షహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఫోర్, సిక్స్ బాదడం ద్వారా రింకు (11 నాటౌట్) భారత్‌కు విలువైన పరుగులు అందించాడు.

### అంతా స్పిన్‌మయం

కొలంబో అంటే స్పిన్నర్లకు ఎంతో అనుకూలించే మైదానం. ఈ ప్రపంచకప్‌లో అక్కడి పిచ్ మరింతగా స్పిన్నర్లకు సహకరిస్తోంది. దీంతో ఆదివారం భారత్, పాకిస్థాన్ జట్లు స్పిన్నర్లకే పెద్ద పీట వేశాయి. ఆటంతా స్పిన్ చుట్టూనే తిరిగింది. ఇప్పటిదాకా టీ20 ప్రపంచకప్‌లో ఏ జట్టూ ఓ ఇన్నింగ్స్‌లో ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేదు. పాక్ ఈ రికార్డును ఖాతాలో వేసుకుంది. భారత ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌ను ఆరంభించిందే స్పిన్ ఆల్‌రౌండరైన పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా. అతను కీలకమైన అభిషేక్ వికెట్ తీశాడు. మరో స్పిన్ ఆల్‌రౌండర్ సయిమ్ అయూబ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 3 కీలక వికెట్లతో అదరగొట్టాడు. ఫాస్ట్‌బౌలర్ షహీన్ అఫ్రిది 2 ఓవర్లు వేసి 31 పరుగులు సమర్పించుకోగా.. మిగతా ఓవర్లన్నీ స్పిన్నర్లే వేశారు. భారత జట్టు ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లు వరుణ్, కుల్‌దీప్, అక్షర్‌లను తుది జట్టులో ఆడించింది. వీరికి తోడు పార్ట్‌టైమ్ స్పిన్నర్లు తిలక్, రింకు బౌలింగ్ చేశారు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 31 ఓవర్లు వేసిన స్పిన్నర్లు.. 11 వికెట్లు పడగొట్టారు.

ప్రతిఘటన
సోమవారం 16 ఫిబ్రవరి 2026

## కుటుంబ విలువలతో 'రాయుడి గారి తాలుకా'..
## ట్రైలర్ విడుదల, మార్చి 6న థియేటర్లలోకి

శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా తెరకెక్కుతున్న కుటుంబ కథా చిత్రం 'రాయుడి గారి తాలుకా' ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై కొర్రపాటి నవీన్ శ్రీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిత్యశ్రీ, పునర్విక వేద శ్రీ, నవీన్ శ్రీ, పీజే దేవి, కరణం పేరినాయుడు నిర్మిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, గ్రామీణ నేపథ్యం కలగలిపిన కథతో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో సుమన్, ఆర్.కే. నాయుడు, సలార్ పూజ, కరణం శ్రీహరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా పనులు జరుపుకుంటోంది. మ్యూజిక్, ఎడిటింగ్, డబ్బింగ్ వంటి కార్యక్రమాలు పూర్తయ్యే దశకు చేరుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను 'బంగార్రాజు' ఫేమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ట్రైలర్‌లో కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, గ్రామీణ జీవనశైలి ప్రధానంగా కనిపించడంతో ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరిగింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో కళ్యాణ్ కృష్ణ మాట్లాడుతూ "ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ద్వారా విన్నాను. ఇటీవల కాలంలో ఇలాంటి స్వచ్ఛమైన కుటుంబ కథలు అరుదుగా వస్తున్నాయి. టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్" అని అభినందించారు. హీరో, నిర్మాత ఉలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఇది పూర్తి కుటుంబ చిత్రమే. కుటుంబ విలువలను తెలియజేసే మంచి సందేశాత్మక సినిమా అవుతుంది. ప్రతి వర్గ ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందించాం. మార్చి 6వ తేదీన సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. గ్రామీణ నేపథ్యంతో కుటుంబ బంధాల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా రూపొందుతున్న 'రాయుడి గారి తాలుకా' ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి స్పందన పొందుతోంది. భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాలు, వినోదం కలబోసిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో కుటుంబ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.



## 'జన నాయగన్' విడుదలపై అనిశ్చితి కోర్టు, సెన్సార్ అడ్డంకులతో విజయ్ చివరి చిత్రం ఆలస్యం



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న పొలిటికల్ థ్రిల్లర్ జన నాయగన్ పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజకీయ నేపథ్యం, సామాజిక అంశాల మేళవింపుతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకుడు హెచ్. వినోద్ రూపొందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఖువీ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తుండగా, హీరోయిన్‌గా పూజా హెగ్డే, కీలక పాత్రలో మమితా బైజు కనిపించనున్నారు. సంగీతాన్ని యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ సమకూర్చడం ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణగా మారింది. మొదట ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో తలెత్తిన సమస్యలతో రిలీజ్ వాయిదా పడింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కొన్ని సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా మత విభేదాలకు దారితీసే అంశాలు, భద్రతా దళాలు మరియు విదేశీ శక్తుల ప్రస్తావనపై స్పష్టత అవసరమని సూచించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం సినిమాను రివైజింగ్ కమిటీకి పంపినా ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది.




## జగపతి బాబేనా అని అడిగితే కాదని చెప్పా

సింపుల్ లైఫ్‌ని లీడ్ చేసే అదికొద్ది మంది నటుల్లో ఒకరు జగపతి బాబు. ఒప్పుడు హీరోగా మెప్పించిన ఆయన.. ఇప్పుడు విలన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. అలాగే పలు చిత్రాల్లో సహాయ నటుడిగా కొనసాగుతున్నారు. అయితే హీరోగా ఉన్నప్పుడు ఎలా ఉండేవాడో ఇప్పుడు కూడా అలానే ఉన్నాడు. ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. షూటింగ్ అయితేపోతే చాలు.. సాధారణ వ్యక్తిలాగే జీవిస్తాడు. సమయం దొరికితే ఒక్కడే రోడ్డుపై నడచుకుం టూ వెళ్తాడు. చుట్టూ ఉన్నవాళ్లతో సరదాగా మాట్లాడతాడు. అంతేకాదు సెట్‌లో కూడా చాలా అల్లరి చేస్తాడని తోటి నటీనటులు చెబుతుంటారు. మెమోరీస్‌గా ఉండాలంటూ కొన్ని అల్లరి పనులు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయట. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను చేసిన అల్లరి పనుల గురించి చెప్పాడు జగపతి బాబు. షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లిన ప్రతిసారి ఏదో ఒక అల్లరి పని చేసి పోలీసు స్టేషన్‌కి వెళ్లి వచ్చేవారట. సెట్‌లో ఉన్నవాళ్లకు కచ్చితంగా మద్యం అందించేవాడట. అలా ఓసారి అమెరికాకి వెళ్లి.. మద్యం మత్తులో గ్యాంబ్లింగ్ ఆడారట. అక్కడ డబ్బులు వచ్చిన ప్రతిసారి గట్టిగా అరుస్తూ డాన్స్ చేస్తే.. చివరకు పొగపెట్టి గదిలో నుంచి బయటకు పంపేశారని, అది తనకో స్వీట్ మెమోరీ అని అంటున్నాడు జగపతి బాబు.

**బస్సు ఎక్కితే గుర్తుపట్టలేదు**

సాధారణ మనిషిలాగానే బతకడం నాకు ఇష్టం. అందుకే వీలు దొరికనప్పుడల్లా సరదాగా బయటకు వెళ్తుంటాను. 'కబడ్డీ కబడ్డీ'సినిమా షూటింగ్ సమయంలో ఓ రోజు ఎర్రబస్సు ఎక్కితే..ఒక్కరు కూడా గుర్తుపట్టలేదు. రాజోలులో షూటింగ్ జరుగుతున్న సమయంలో.. నా షూట్ అయిపోగానే నడుచుకుంటూ వెళ్లి ఆర్టీసీ బస్సు ఎక్కా. నా వెనక సిబ్బంది కూడా ఎక్కింది. నన్ను ఎవరూ గుర్తు పట్టలేదు. కాసేపయ్యాక గుసగుసలు మొదలయ్యాయి. జగపతి బానేనా.. జగపతి బానేనా అని ఒకరినొకరు అడుక్కుంటున్నారు. నేను మాత్రం సైలెంట్‌గా ఉన్నా. ఒకరు చూసి.. 'నువ్వు జగపతి బాబువే కదా' అని అన్నారు. నేను వెంటనే కాదని చెప్పా. వాళ్లు సైలెంట్ అయిపోయారు. మా హోటల్ దగ్గర బస్సు ఆగగానే.. దిగేసి 'నేను జగపతి బాబునే' అంటూ గట్టిగా నవ్వుకుంటూ హోటల్‌లోకి వెళ్లిపోయా. ఇలాంటి అల్లరి పనులు చాలానే చేశా' అని జగపతి బాబు చెప్పుకొచ్చాడు.



## భారీ అంచనాల మధ్య విడుదలకి సిద్ధంగా ఉన్న 'పెద్ది'

**బుచ్చిబాబు బర్త్‌డే రోజు నిరాశపరిచారుగా..!**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్దిపై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. 'ఉప్పెన'తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ వాతావరణం, భావోద్వేగాలు, యాక్షన్ మేళవింపుతో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విభిన్న పాత్రల సమాహారంగా రూపొందుతున్న ఈ సినిమా కాస్టింగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ దక్కించుకోగా, తాజాగా ఫిబ్రవరి 15న దర్శకుడు బుచ్చిబాబు సనా జన్మదినం సందర్భంగా మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలోని విజువల్స్, ఫ్రేమింగ్, యాక్షన్ షాట్స్ నెక్ట్స్ లెవెల్‌లో ఉన్నాయంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా రామ్ చరణ్ లుక్ మాస్ అండ్ ఇంటెన్స్‌గా ఉండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ప్రతి సన్నివేశం కోసం దర్శకుడు పడుతున్న శ్రమ స్పష్టంగా కనిపిస్తోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ రోజు సినిమా సెకండ్ సాంగ్ విడుదల అవుతుందని అంతా అనుకున్నారు. కాని స్పెషల్ వీడియోతో సరిపెట్టారు. మరి రెండో సాంగ్ ఎప్పుడు విడుదల చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చిత్రానికి సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తుండటం ఈ సినిమాకు మరో పెద్ద ప్లస్‌గా మారింది.



## ధురంధర్ ఫస్ట్ ఛాయిస్ నాగార్జున? స్పందించిన హీరో



గతేడాది చివర్లో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సినిమా ధురంధర్. మౌత్ టాక్‌తోనే క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.1350 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోనూ దుమ్ము దులుపుతోంది.

**అక్షయ్‌పై సర్వత్రా ప్రశంసలు**

రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. సినిమా రిలీజయ్యాక అందరికన్నా ఎక్కువగా అక్షయ్ పేరే మారుమోగిపోయింది. అతడి స్వాగ్, డ్యాన్స్, లుక్స్ జనాలకు విపరీతంగా నచ్చేసింది. రెహ్మాన్ డకాయిట్‌గా అక్షయ్ అదరగొట్టేశాడని ప్రశంసలు లభించాయి.

**స్పందించిన నాగ్**

అయితే రెహ్మాన్ పాత్ర కోసం అక్షయ్ కంటే ముందు నాగార్జునను సంప్రదించారని ఓ వార్త ఫిల్మీదునియాలో వైరలవుతోంది. తాజాగా ఈ ప్రచారాన్ని కింగ్ నాగ్ కొట్టిపారేశాడు. ధురంధర్ సినిమా కోసం తనను సంప్రదించలేదని కుండ బద్ధలు కొట్టాడు. ఒకవేళ తనకు అవకాశం ఇచ్చుంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ధురంధర్ మూవీ చాలా బాగుందన్నాడు. ఆదిత్య ధర్ దర్శకత్వం అదిరిపోయిందని, అతడి ముందు సినిమా ఉరి: ద సర్జికల్ స్ట్రైక్ కూడా తనకు ఎంతగానో నచ్చిందని ప్రశంసించాడు. సినిమాలో అందరూ బాగా నటించారని, అక్షయ్ ఖన్నా అద్భుతంగా యాక్ట్ చేశాడని మెచ్చుకున్నాడు. ధురంధర్ సీక్వెల్ కూడా మరింత బ్లాక్‌బస్టర్ అవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ధురంధర్ 2 మూవీ మార్చి 19న విడుదలవుతోంది.

## 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్ ఎవరిని ఉద్దేశించి ఆ కామెంట్ చేశాడు

టాలీవుడ్‌లో థ్రిల్లర్ సినిమాలతో తనకంటూ ప్రత్యేక మార్కెట్ సంపాదించుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన దక్కించుకుంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకోవడంతో సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అయితే టీజర్‌కు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో పాటు మరో అంశం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీజర్‌ను ఎణ= క్వాలిటీలో మళ్లీ అప్‌లోడ్ చేసిన సందర్భంగా నిఖిల్ చేసిన ఒక కామెంట్ చర్చకు దారితీసింది. యూట్యూబ్ గ్లిట్జ్‌ల వల్ల టీజర్‌ను మళ్లీ అప్‌లోడ్ చేశాం అని పేర్కొన్న ఆయన, చివర్లో "రీసెంట్‌గా వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో ఎలాంటి ూ× వినియోగించలేదు అని స్పష్టంగా చెప్పడం విశేషంగా మారింది. ఈ ఒక్క కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారనే దానిపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్, డీప్‌ఫేక్ టెక్నాలజీ, ూ× టూల్స్ వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యకు ప్రాధాన్యం పెరిగింది. దీంతో "నిఖిల్ ఏ సినిమాను టార్గెట్ చేశాడు?" అన్న ప్రశ్న సినీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా చేసిన కామెంట్ అయినా, ఇది ఇండస్ట్రీలో టెక్నాలజీ వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొందరు నిఖిల్ పారదర్శకతను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇది అవసరం లేని పోలిక అని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి టీజర్ కంటే ఎక్కువగా నిఖిల్ చేసిన ఈ ూ× వ్యాఖ్యే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.'స్వయంభూ' సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగిన వేళ, ఈ వివాదం కూడా చిత్రానికి అదనపు ప్రచారం తీసుకువచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దర్శకబృందం మాత్రం కంటెంట్ క్వాలిటీ, విజువల్ గ్రాండియర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రిలీజ్ డేట్‌పై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PVT. LTD. AT M/S SMIL YS ONLINE, H-NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500070 AND PUBLISHED AT VIPLAV MEDIA PVT LTD. H-NO: 18-7-496 KANDIKAL GATE, CHARMINAR, HYDERABAD, TELANGANA - 500053. CEO & CHEIF EDITOR: VANGA NAGARAJU, EDITOR: VANGA VIPLAV. UDYAM- TS-02-0308842 PHONE NO: +919394517067, +918499094183.